# తెలంగాణ కిరణం

బుధవారం, ఆగష్టు 14, 2024 | ప్రజల కోసం - మాఅక్షరం | సంపుటి : 14 సంచిక : 89 పేజీలు : 8

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, rangareddy, nizamabad, nalgonda




## ప్రతిష్టాత్మకంగా రీజినల్ రింగ్ రోడ్డు

**- త్వరితగతిన భూసేకరణ చేపట్టాలి**
**- కలెక్టర్లను ఆదేశించిన సిఎస్ శాంతి కుమారి**

**హైదరాబాద్ :** హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత నిచ్చి, సెప్టెంబర్ రెండవ వారంలోగా ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ పూర్తిచేయాలని సంబందిత జిల్లా కలెక్టర్‌లను ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణ పనుల పురోగతిపై మంగళవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశానికి రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, ప్రభుత్వ సలహాదారులు శ్రీనివాస్ రాజు, రెవిన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవిన్ మిట్టల్, అటవీ శాఖ అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, సంయుక్త కార్యదర్శి హరీష్, రంగారెడ్డి, మెదక్, సంగారెడ్డి, యాదాద్రి, సిద్ధిపేట జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.యస్. శాంతి కుమారి మాట్లాడుతూ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు రాష్ట్రంలో అత్యధిక ప్రాముఖ్యత సంతరించుకున్నదని, ఈ ప్రాజెక్ట్ సంబంధించి వివిధ దశలలో పెండింగ్ లో ఉన్న భూసేకరణ ప్రక్రియ ను వేగవంతం చేయాలని పేర్కొన్నారు. భూసేరణ నష్ట పరిహారనికి సంబంధించిన అంశంపై ప్రత్యేక దృష్టి సారించి భూములు కోల్పోతున్న రైతులకు న్యాయ పరమైన నష్ట పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

భూములు కోల్పోతున్న రైతులకు సరైన నష్టపరిహారం అందేవిదంగా జిల్లా స్థాయి లో కలెక్టర్ల అధ్యక్షతన కమిటీలను ఏర్పాటు చేసి భూముల మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. కోర్టు కేసుల పై కూడా ప్రత్యేక చొరవ తీసుకుని త్వరితగతిన పరిష్కారమయ్యేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించారు.

### ఎసిబి నుంచి ఎవ్వరూ
## తప్పించుకోలేరు

**- లంచం తీసుకోవాలంటేనే వణుకు పుట్టాలి**
**ఎసిబి డిజి సివి ఆనంద్ ట్వీట్**



**హైదరాబాద్ :** అవినీతికి పాల్పడే అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఏసీబీ నుంచి తప్పించుకోలేరని తెలంగాణ ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. లంచం తీసుకుంటామనే ఆలోచన రాకుండా పని చేస్తున్నామని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే నిర్భయంగా తెలియ చేయాలని అన్నారు. గత రాత్రి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కు చెందిన జాయింట్ కలెక్టర్ భూపాల్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి రూ.8 లక్షలు లంచం తీసుకుంటూ ఎసిబి అధికారులకు చిక్కిన విషయాన్ని షేర్ చేస్తూ ఎక్స్ ఖాతాలో సీవీ ఆనంద్ ట్వీట్ చేశారు. 14 గుంటల భూమిని ధరణి పోర్టల్‌లో నిషేధిత భూముల జాబితా నుండి తొలగించుటకుగాను సీనియర్ అసిస్టెంట్ లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తదుపరి ఆ మొత్తాన్ని జాయింట్ కలెక్టర్‌కు అందచేశారు. ఫిర్యాదుదారుని నుండి నగర శివార్లలో డబ్బు తీసుకోవటం.. ఆపై క్షఖీఖీ దగ్గర జాయింట్ కలెక్టర్‌కు అందేలా జాగ్రత్త తీసుకున్నప్పటికీ, ఎసిబి టీమ్ రాత్రంతా ఎంతో చాకచక్యంగా అప్పటికప్పుడు ప్రణాళికలు మార్పు చేసుకుంటూ ఇద్దరిని ట్రాప్ చేశారని సీవీ ఆనంద్ ట్వీట్‌లో పేర్కొన్నారు. ధరణి వెబ్‌సైట్‌లోని నిషేధిత జాబితా నుంచి తన భూమిని తొలగించాలని జక్కిడి ముత్యంరెడ్డి అనే రైతు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డిని కోరారు. అయితే ఈ పనిచేసేందుకు ఆయన రూ.8 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో రైతు ముత్యంరెడ్డి ఏసీబీ అధికారులను

2లో ▶

### డైట్ చార్జీలపై
## అధికార కమిటీ వేస్తాం

**- ఉప ముఖ్యమంత్రి భట్టి**



మెట్ పల్లి : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మెట్ పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను సందర్శించారు. తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ వార్షిక సంవత్సరం బడ్జెట్లో పెద్ద ఎత్తున నిధులు కేటాయించాం. రాష్ట్రవ్యాప్తంగా పక్కా భవనాలు లేని గురుకులాలకు భవన నిర్మాణం కోసం కావలసిన నిధులు స్థల సేకరణ కు కావలసిన నిధులకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ల కాన్ఫరెన్స్లో స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలకులు గురుకుల భవనాల నిర్మాణాలకు నిధులను కేటాయించి విషయంలో నిర్లక్ష్యం వహించారు. ఈ వార్షిక సంవత్సరం గురుకుల పాఠశాలల భవన నిర్మాణాలకు బడ్జెట్లో రూ. 5 వేల కోట్లు కేటాయించాం. పెరిగిన నిత్యవసర వస్తువుల ధరల కరంగా డైట్ చార్జీలు పెంచడానికి అధికారులతో కమిటీ వేస్తం కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత డైట్ చార్జీలను పెంచుతామని అన్నారు. పెద్దాపూర్ లో విద్యార్థుల మృతి చెందడం దురదృష్టకరం చాలా బాధాకరం రాష్ట్ర ప్రభుత్వాన్ని తీవ్రగ్భ్భాంతికి కలిగించింది మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. బాధిత కుటుంబాలకు

2లో ▶

### బాన్సువాడలోనూ
## ఉప ఎన్నిక తప్పదు

**- పోచారంకు ప్రజలు బుద్ది చెప్పడం ఖాయం**
**- నియోజకవర్గ నేతలతో కెటిఆర్ చిట్‌చాట్**



**హైదరాబాద్ :** బాన్సువాడ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు ఖాయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ మారిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారన్నారు. బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పార్టీ శ్రేణులు నందినగర్ నివాసంలో కేటీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా వారితో ఆయన మాట్లాడారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని అన్ని రకాలుగా గౌరవించినప్పటికీ పార్టీని వీడటం ఆయనకే నష్టమని కేటీఆర్ చెప్పారు. కార్యకర్తల కష్టం మీద గెలిచి ఆ తర్వాత స్వార్థం కోసం పార్టీని వీడటం కార్యకర్తలను బాధించిందన్నారు. అయితే కష్ట కాలంలో పార్టీకి ద్రోహం చేసిన వాళ్లు ఎంత పెద్ద వా÷-లళైనా సరే వదిలిపెట్టేది లేదని వారికి కచ్చితంగా కార్యకర్తలు బుద్ధి చెబుతారని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్‌లోకి వెళ్లిన తర్వాత పోచారం శ్రీనివాస్ రెడ్డిని కనీసం అడిగిన వాళ్లు కూడా లేని దయనీయ పరిస్థితి వచ్చిందని చెప్పారు.రేవంత్ రెడ్డి పరిపాలన సమర్థత ఏంటో ప్రజలకు తెలిసిపోయిందని? మార్పు పేరుతో జనాన్ని ఏమారుస్తున్నారని

2లో ▶

### పతంజలి ప్రకటనల
## వ్యవహారం

**- రాందేవ్ బాబా, ఆచార్య బాలకృష్ణలకు ఊరట**
**- ధిక్కరణ కేసును మూసేసిన సుప్రీం కోర్టు**



**న్యూఢిల్లీ :** యోగా గురు రామ్‌దేవ్ బాబా కు భారీ ఊరట లభించింది. తప్పుదోవ పట్టించే ప్రకటనలను రూపొందించారని పతంజలి ఆయుర్వేద్ ఎండీ ఆచార్య బాలకృష్ణ, యోగా గురు బాబా రామ్‌దేవ్‌లపై నమోదైన ధిక్కరణ కేసును సుప్రీంకోర్టు మూసివేసింది. ఈ ప్రకటనలకు సంబంధించి రామ్ దేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన విషయం తెలిసిందే.

2లో ▶

### అదానీ-సెబి బంధం దేశంలోనే
## అతిపెద్ద కుంభకోణం

**- హిండెన్‌బర్గ్ ఆరోపణలతో బట్టబయలు**
**- సెబీ చీఫ్ తొలగింపు డిమాండ్‌తో 22న దేశవ్యాప్త ఆందోళన - కాంగ్రెస్ పార్టీ నిర్ణయం**

**న్యూఢిల్లీ :** అదానీ-హిండెన్‌బర్గ్ వివాదం వేడెక్కుతోంది. హిండెన్‌బర్గ్ ఆరోపణల నేపథ్యంలో సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ అండియా సెబి చీఫ్ మాధబి పూరి బచ్‌ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఆయా రాష్ట్రాల్లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయాల వద్ద నిరసలకు దిగాలని నిర్ణయించింది. అదానీ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. మంగళవారంనాడిక్కడ జరిగిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఈ విషయాన్ని వెల్లడించారు. 'కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నాయకత్వంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, పీసీసీ అధ్యక్షులతో మంగళవారం సమావేశం జరిగింది. అదానీ-సెబీకి సంబంధం ఉన్న హిండెన్‌బర్గ్




వ్యవహారం దేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా నిలవడంపై ప్రధానంగా చర్చించాం' అని కేసీ వేణుగోపాల్ తెలిపారు. ఈ కుంభకోణంలో మోదీ

2లో ▶

### నీటిపారుదల శాఖను
## గాడిలో పెడుతున్నాం

**- రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా సాగునీరు**
**- గత ప్రభుత్వం కమిషన్ల కోసం రీ డిజైన్ చేసింది**
**- మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్ :** రాష్ట్రంలో నీటిపారుదల శాఖను గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్నామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం రూ.1.81 లక్షల కోట్లు ఖర్చు చేసి.. నామమాత్రంగా ఆయకట్టుకు సాగునీరు ఇచ్చిందని విమర్శించారు. కమిషన్ల కోసం ప్రాజెక్టులకు పేర్లు మార్చి రీ డిజైన్ చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని జలసౌధలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 15న సీతారామ ప్రాజెక్టు 3 పంపులను ప్రారంభించనున్నట్టు తెలిపారు. 2026 ఆగస్టు 15



నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తామని

2లో ▶

### తెలంగాణ రైతాంగానికి
## శుభవార్త

**- గురువారం మూడో విడత రైతు రుణమాఫీ..!**



**హైదరాబాద్** ఆగస్టు 15లోగా రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేసి తీరుతామని సవాల్ చేసిన సీఎం రేవంత్, అన్నట్లుగానే గురువారం మూడో విడత రైతు రుణమాఫీ ప్రారంభించనున్నారు. దేశ చరిత్రలోనే 32.50 లక్షల మంది రైతులకు రుణ విముక్తి కల్పించేందుకు రూ.31 వేల కోట్లు కేటాయించి రికార్డు సృష్టించిన తెలంగాణ ప్రభుత్వం. మొదటి విడతగా రూ.లక్ష లోపు రుణాలు తీసుకున్న 11,14,412 మంది రైతులకు రూ.6034.97 కోట్లు విడుదల చేసింది. ఇక రెండో విడత కింద రూ. లక్ష నుంచి లక్షన్నర వరకు రుణాలు తీసుకున్న దాదాపు 6,40,823 మంది రైతుల ఖాతాల్లో రూ.6190.01 కోట్లు జమ చేసింది.

2లో ▶

# కావేటి పరమేశ్వర్ గురుస్వామి స్వామికి "అయ్యప్ప సేవా రత్న" అవార్డు ప్రధానం

**కరీంనగర్ ఆగస్టు 13, (తెలంగాణ కిరణం విలేకరి):** కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన కావేటి పరమేశ్వర్ గురు స్వామికి అయ్యప్ప సేవా రత్న అవార్డును ప్రధానం చేశారు. తమిళనాడు రాష్ట్రంలోని కాంచీపురంలో జరిగిన "అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ" జాతీయ కౌన్సిల్ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 18 మంది గురుస్వాములకు అయ్యప్ప సేవా రత్న అవార్డులను అందించారు. ఫౌండర్, మేనేజింగ్ ఫౌండర్ ట్రస్టీ పి.ఎన్.కే మీనన్, అధ్యక్షుడు అయ్యప్ప దాస్, ప్రధాన కార్యదర్శి బేతి తిరుమలరావు ఆధ్వర్యంలో శబరిమల అయ్యప్ప దేవాలయ మాజీ మేల్ శాంతులు శశికుమార్, దామోదరన్ నంబూద్రీ అయ్యప్ప సేవా రత్న అవార్డును కావేటి పరమేశ్వర్ స్వామికి అందించారు. ఈ సందర్భంగా కావేటి పరమేశ్వర్ గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అనుగ్రహంతో కరీంనగర్ జిల్లాలో అయ్యప్ప మాలధారణ చేసే స్వాములు, అయ్యప్ప సేవ సమితి సభ్యుల ఆశీస్సులు, సహకారంతోనే ఈ అవార్డు లభించిందన్నారు. అవార్డు రావడం



సంతోషకరంగా ఉందని, ముఖ్యంగా ఈ అవార్డును జీవిత భాగస్వామి కావేటి శైలజ, కరీంనగర్ అయ్యప్ప భక్తులకు అంకితమిస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నిరంతర అయ్యప్ప స్వామి నామస్మరణతో మరింతగా అయ్యప్పకు సేవ



చేసుకోవడానికి, మాల ధారణ చేపట్టే అయ్యప్పలకు తగిన తోడ్పాటును అందించడానికి, సేవ చేయడానికి తగిన కృషి చేస్తానని గురుస్వామి కావేటి పరమేశ్వర్ ఈ సందర్భంగా తెలిపారు. తన సేవను గుర్తించి అవార్డును అందించిన కమిటీకి, సీనియర్ గురుస్వాములకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**అదిలాబాద్ ఆగస్టు 13, (తెలంగాణ కిరణం ప్రతినిధి):** ఎంఇఓ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకానికి నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ను ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని యధావిధిగా కార్మికులను కొనసాగించాలి మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్లో ఉన్న బిల్లులు మరియు వేతనాలు తక్షణమే చెల్లించాలి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 10000 వేతనం అమలు చేయాలి ఐసిడిఎస్ కు సరఫరా చేస్తున్నట్టుగా కోడిగుడ్లను మధ్యాహ్న భోజన కార్మికులకు సరఫరా చేయాలి మెనూ ఛార్జీలు పెంచాలి పిఎఫ్ ఈఎస్ఐ గుర్తింపు కార్డులు వర్తింప చేయాలి మరియు వంట పాత్రలు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మధ్యాహ్న భోజన కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరుతున్నాము లేనియెడలో చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలియజేస్తు న్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి మాయ విజయ పద్మ లక్ష్మి ఈశ్వరి పోసవ్వ భూమక్క రాజేశ్వరి నిర్మల స్వరూప స్వప్న గౌరు భాయ్ హసీనా రాజేశ్వరి కళావతి మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు

# వికారాబాద్‌లో దొంగ స్వాములు

**హైదరాబాద్ :** మీ పల్లెల్లో, మీ వీధుల్లో ఎవరెవరు తిరుగుతున్నారో గమనిస్తున్నారా? ముసుగులు వేసుకుని వస్తున్న మోసగాళ్లను గుర్తు పడుతున్నారా? గ్రామాల్లోకి దొంగలు చొరబడ్డారు. మూఢ నమ్మకాల పేరుతో, పిచ్చి పిచ్చి వేషధారణల్లో మాయ మాటలతో జనాలను నిలువు దోపిడీ చేస్తున్నారు. అప్రమత్తంగా లేకపోతే మీ ఒళ్లు, ఇల్లు గుల్లవ్వడం ఖాయం. ఇలాంటి ఘటనే వికారాబాద్ లో జరిగింది.ప్రజల నమ్మకాలు, బలహీనతలు ఆసరా చేసుకుని పబ్బం గడుపుకునే వారికి కొదవలేదు. అమాయకులే వారి టార్గెట్. పూజలు, హోమాలు, దోష నివారణల పేరుతో డబ్బులు, నగలు లూటీ చేస్తున్నారు. తాజాగా వికారాబాద్ జిల్లాలో ఘరానా మోసం వెలుగు చూసింది. అయితే, ఇక్కడ బాధితుడు తేరుకుని దొంగ బాబాలకు బడితె పూజ చేశాడు. అమాయకులే టార్గెట్ గా బురిడీ కొట్టిస్తూ పబ్బం గడుపుకునే దొంగబాబాలు జనాలకు చిక్కారు. డబ్బులు, నగలు లూటీ చేయబోయి ప్రజల చేతిలో తన్నులు తిన్నారు.వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ లో దొంగ బాబాలు హల్ చల్ చేశారు. నస్కల్ గ్రామానికి చెందిన శ్రీధర్ అనే వ్యక్తి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆగస్టు 10వ తేదీన మధ్యాహ్నం గుజరాత్ రాష్ట్రానికి చెందిన బొలెరో వాహనంలో ముగ్గురు బాబాలు, ఓ డ్రైవర్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కి వచ్చారు. అంతా కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత మెల్లగా జారుకునే ప్రయత్నం చేశారు. అయితే, శ్రీధర్ వారిని డబ్బులు అడిగాడు. ఈ సమయంలో శ్రీధర్ చేతిని పట్టుకున్న దొంగ బాబాలు..నీకు దరిద్రం పట్టిందంటూ భయపెట్టారు. ఈ దరిత్రం పోవాలంటే శాంతిపూజలు చేయాలని నమ్మబలికారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే

**అదిలాబాద్ :** ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అకస్మిక తనిఖీ చేశారు. నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ క్రమంలోనే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. అక్కడ వసతి, భోజనం ఇతర సమస్యలను గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు.

పాఠశాలలోని ఉపాధ్యాయులతో కూడా మాట్లాడారు.విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించేలా దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలలో కావలసిన సౌకర్యాలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎమ్మెల్యేకు వివరించారు. వర్షానికి నీరు హాలులో వస్తున్న కారణంగా నిద్రపోయేందుకు తగిన సౌకర్యం ఉండటం లేదని వివరించారు. అలాగే శారీరక వ్యాయామాల కోసం తగిన క్రీడా మైదానం కావాలని ఎమ్మెల్యేకు విన్నవించారు. విద్యార్థులనుంచి ఫిర్యాదులను స్వయంగా రాసుకుని వాటిపై తక్షణమే చర్యలు తీసుకునేలా అధికారులకు ఆదేశాలు జారీచేస్తామని హామీ ఇచ్చారు

# జోగి రమేశ్‌కు పోలీసులు నోటీసులు

**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు నివాసంపై దాడి కేసులో విచారణకు హాజరు కావాలని మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఇవాళ సాయంత్రం మంగళగిరి డీఎస్పీ ఆఫీసులో విచారణకు హాజరు కావాలని తెలిపారు.వైసీపీ హయాంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంపై జోగి రమేశ్ దాడికి ప్రయత్నించినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కేసుకు సంబంధించి మంగళగిరి పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చారు.

# అగ్రిగోల్డ్ స్కామ్‌లో జోగి రమేష్ కుమారుడు అరెస్ట్

**విజయవాడ :** అగ్రిగోల్డ్ భూముల స్కామ్ కీలక మలుపు తిరిగింది. ఉదయం నుంచి వైసీపీ లీడర్, మాజీ మంత్రి జోగి రమేష్ ఇంట్లో సోదాలు చేసిన ఏసీబీ ఆయన కుమారుడిని అరెస్టు చేసింది. జోగి రమేష్ కుమారుడు ఈ స్కామ్‌లో కీలక పాత్ర పోషించారని... మరిన్ని వివరాలు తెలుసుకోవాల్సి ఉందని చెప్పి అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. ఉదయం ఐదు గంటలకు ఏసీబీ అధికారులు జోగి రమేష్ ఇంట్లో సోదాలు మొదలు పెట్టారు. సోదాల్లో కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కుట్రలో ఆయన పాత్ర ఉన్నట్టు నిర్ధారించిన అధికారులు ఆయన్ని అరెస్టు చేశారు. అనంతరం గొల్లపూడి ఏసీబీ ఆఫీస్‌కు తరలించారు. ఈ కేసులో ఏ1గా జోగి రమేష్ బాబాయి ఉన్నారు. ఇదంతా కక్షపూరితంగా సాగుతోందని జోగిరమేష్, తనయుడు జోగి రాజీవ్ ఆరోపించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా తమను ఇందులో ఇరికించిందని విమర్శించారు. కచ్చితంగా న్యాయపరంగా కేసులను ఎదుర్కొంటామని రాజీవ్ చెప్పారు. తన తండ్రిపై ఉన్న కోపాన్ని తనపై చూపిస్తున్నారని అన్నారు.కుమారుడి అరెస్టుపై జోగి రమేష్ మాట్లాడుతూ... ఏమీ తెలియని తన కుమారుడిని అధికారులు అనవసరంగా అరెస్టు చేశారని విమర్శించారు జైల్లో పెట్టాలనుకుంటే తనను పెట్టాలని అమాయకుడైన తన కుమారుడిని పెట్టడమేంటని ప్రశ్నించారు. తాను బలహీన వర్గాల నుంచి ఎదిగిన నాయుకుడినని తన కుంటుంబంపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు.

### వివాదం ఏంటీ?

ఎన్టీఆర్ జిల్లా అంబాపురం గ్రామంలో ఆర్ఎస్ నం.69/2, రీసర్వే నం.87లో అగ్రిగోల్డ్ భూములను ఏపీ సీఐడీ ఎప్పుడో స్వాధీనం చేసుకుంది. ప్లాట్ల రూపంలో ఉన్న సుమారు 2,300 గజాల భూమిని సీజ్ చేసింది. ఇలా వివాదంలో ఉన్న భూములపై కన్నేసిన జోగి ఫ్యామిలీ అప్పనంగా కాజేసింది. జోగి రమేష్ బాబాయ్ అయిన వెంకటేశ్వ రావు, జోగి కుమారుడు రాజీవ్ కలసి నొక్కేశారు. ఒకరి పేరు మీద 1,086 గజాలు, మరొకరి పేరు మీద 1,074 గజాలు రాయించుకున్నారు.ఇది డైరెక్ట్‌గా కొనుగోలు చేస్తే సమస్య అవుతుందని గ్రహించిన జోగీ కుటుంబం... పట్టాదారులుగా ఉన్న కనుమూరి వెంకటరామరాజు, కనుమూరి వెంకట సుబ్బరాజు భూమిలో 4 ఎకరాలను బొమ్ము వెంకట చలమారెడ్డికి విక్రయించినట్టు తెలిపారు. వాళ్ల వద్దే జోగి కుటుంబం కొన్నట్టు పత్రాలు సృష్టించారు.

# పెండింగ్ సమస్యల పరిష్కారం కాలేదని ప్రభుత్వంపై ఉద్యోగుల అసంతృప్తి

**హైదరాబాద్** తెలంగాణలో ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు ప్రభుత్వంపై అసంతృప్తితో ఉన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన దాదాపు పది నెలలు గడుస్తున్నా ఇంత వరకు ఇచ్చిన హామీలు అమలు చేయలేదని ఆరోపిస్తున్నాయి. నాంపల్లిలో ఉన్న తెలంగాణ నాన్‌గెజిటెడ్ అధికారుల సంఘం కార్యాలయంలో ఉద్యోగ సంఘాలు సోమవారం సమావేశమయ్యాయి. డిమాండ్ల సాధించుకునేందుకు జేఏసీ ఏర్పాటుకు తెలంగాణ ఎంప్లాయిస్, గెజిటెడ్ ఆఫీసర్స్, టీచర్స్, వర్కర్స్, పెన్షనర్స్ సంఘాల నేతలు అంగాకరించారు. దీనికి ఛైర్మన్‌గా టీఎన్జీఓ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఉంటారు. ప్రాతినిధ్యం వహించనున్నాయి. కాంగ్రెస్‌కు అనుబంధంగా ఉండే పీఆర్టీయూటీజీ సైతం వీళ్లతో కలవడం ఆసక్తిరేపుతోంది. మొత్తం 15 మందితో ఈ జేఏసీ ఏర్పాటు అయింది. అయితే రాష్ట్రంలో ఉన్న ఇతర సంఘాల నేతలను సంప్రదించి పూర్తి స్థాయి కమిటీని త్వరలోనే ఏర్పాటు చేయనున్నారు. తర్వాత డిమాండ్ల సాధనపై ప్రభుత్వంతో సంప్రదింపులు చేయనున్నారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకుంటే ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించారు. ప్రభుత్వం ఏర్పాటై 9 నెలలు దాటింది. 4 డీఏ బకాయిలు, పీఆర్సీ , హెల్త్ కార్డుల జారీ, సీపీఎస్ రద్దు, జీవో 317 సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ఎటూ తేల్చలేదు. అయితే ఆర్థిక పరిస్థితిని దృష్టి పెట్టుకొని కొంత సమయం కావాలని సీఎం అభ్యర్థన మేరకు ఇన్ని రోజులు ఆగామని ఇకపై ఆగే పరిస్థితి లేదంటున్నాయి ఉద్యోగ సంఘాలు. ఇప్పటికే ప్రభుత్వానికి చాలా సమయం ఇచ్చామని అంటున్నారు. ప్రస్తుతానికి విదేశీ పర్యటనలో సీఎం ఉన్నారని ఆయన వచ్చిన తర్వాత ఉద్యోగ సంఘాల జేఏసీ వెళ్లి రేవంత్‌రెడ్డిని కలుస్తామని చెప్పారు. సమస్యల పరిష్కారంపై ఆయన నుంచి వచ్చిన స్పందన బట్టి తమ కార్యాచరణ ఉంటుందన్నారు జేఏసీ నేతలు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వందల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చింది కేవసం 30 మాత్రమే అన్నారు. మిగతా వాటిని దశల వారీగా పరిష్కించుకోవడానికి తాము సిద్ధమని తెలిపారు. ఆర్థిక సమస్యలు లేని వాటిపైనే ప్రధానంగా దృష్టి పెట్టి వీలైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికీ కొందరు ఉద్యోగులకు ఆలస్యంగా జీతాలు అందుతున్నాయని ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు.

**ప్రభుత్వం దృష్టికి ఉద్యోగ సంఘాలు తీసుకెళ్తున్న సమస్యల చిట్టా ఇదే**

- నాలుగు డీఏ బకాయిలు విడుదల - సీపీఎస్ రద్దు - కొత్త పీఆర్సీ అమలు- జీవో 317 సమస్యల పరిష్కారం- పెండింగ్ బిల్లులు చెల్లింపు- టీచర్స్‌కి ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్

# చలమల శ్రీనివాసరావు స్మృతి వనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాచలం** చంద్రుగొండ మండలం బెండల పాడు అటవీ ప్రాంతంలో గొత్తి కోయిల చేతిలో అశువులు బాసిన చలమల శ్రీనివాసరావు రేంజ్ అధికారి పేరున తను ప్రాణాలు కోల్పోయిన అటవీ ప్రాంతంలో చలమాల శ్రీనివాసరావు పేరుతో స్మృతి వనాన్ని, స్మారక స్తూపాన్ని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి జోన్ అటవీశాఖ అధికారి భీమానాయక్ ,చలమల శ్రీనివాసరావు సతీమణి భాగ్యలక్ష్మి అటవీశాఖ అధికారులతో కలిసి ప్రారంభించారు. అంతకుముందు చంద్రుగొండ మండల కేంద్రం నుండి ఫారెస్ట్ అధికారులు పలు పార్టీలు చెందిన నాయకులు సుమారు 200 ద్విచక్ర వాహనాలు జీపులతో ర్యాలీ నిర్వహించారు.శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని బెండలపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ర్యాలీకి స్వాగతం పలుకుతూ ఫ్లక్ కార్డులతో ప్రదర్శన నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే భద్రాద్రి జోన్ అటవీశాఖ అధికారి శ్రీనివాసరావు సతీమణి భాగ్యలక్ష్మి తో కలిసి వనంలో మొక్కలను నాటి చలమల శ్రీనివాసరావు పేరుతో స్మృతి వనంగా నామకరణం చేశారు. స్మృతి వనంలో ఏర్పాటుచేసిన శ్రీనివాసరావు స్మార్క్ స్తూపాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే జారె ఆధినారాయణ మాట్లాడుతూ ఒక గొప్ప ఫారెస్ట్ అధికారిని మనందరం కోల్పోయామని ఆ కుటుంబానికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు.అటవీ అభివృద్ధి కోసం కష్టించి పనిచేసిన మంచి అధికారి అని అతని పేరుతో స్మృతివనాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వారి సతీమణికి ప్రభుత్వం తరఫున ఉద్యోగం ఇవ్వడం జరిగిందని అదేవిధంగా ఖమ్మం నడిబొడ్డున స్థలం ఇచ్చేందుకు కూడా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారని అన్నారు. వారు ప్రాణాలు పోగొట్టుకున్న స్థలంలో అటవీ శాఖ ఏదైనా ట్రైనింగ్ సెంటర్ ని ఏర్పాటు చేయాలని అటవీ అధికారులను ఆయన కోరారు. అనంతరం భద్రాద్రి జోన్ అటవీశాఖ అధికారి భీమా నాయక్ మాట్లాడుతూ కీర్తిశేషులు శ్రీనివాసరావు పేరున స్మృతి ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని ఈ వనంలో సుమారు 16660 మొక్కలను నాటుతున్నట్టు తెలిపారు. ఎకో టూరిజం లో భాగంగా రాష్ట్రంలో మూడు సెంటర్లను నిర్ణయించామని, అందులో చంద్రుగొండ మండలం బెండలపాడు ప్రాంతంలోని కనిగిరి గుట్టలకు సమీపంలోనే ఈ స్మృతి వనం ఉండడంతో డెవలప్మెంట్ కోసం నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.

# ఎసిబి నుంచి ఎవ్వరూ తప్పించుకోలేరు

ఆశ్రయించారు. రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పథకం ప్రకారం.. ఆ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ మదన్ మోహన్ రెడ్డి తీసుకుంటుండగా పట్టుకున్నారు. సీనియర్ అసిస్టెంట్‌ను అధికారులు విచారించగా జేసీ భూపాల్‌రెడ్డి చెబితేనే డబ్బులు తీసుకున్నానని అధికారులకు చెప్పారు. వెంటనే జేసీకి అతనితో ఫోన్ చేయించారు. పెద్దఅంబర్‌పేట ఓఆర్ఆర్ వద్దకు ఆ డబ్బును తీసుకురావాలని చెప్పాడు. దీంతో మదన్‌మోహన్‌తోపాటు అక్కడికి వెళ్లిన ఏసీబీ అధికారులు.. అతని నుంచి డబ్బులు తీసుకుని తన కారులో పెట్టుకుంటుండగా జేసీ భూపాల్ రెడ్డిని పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసిన అనంతరం.. ఇరువురి నివాసాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో నాగోల్‌లోని భూపాల్ రెడ్డి ఇంట్లో రూ.16 లక్షల నగదు, కీలకమైన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

# పతంజలి ప్రకటనల వ్యవహారం

ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని కోర్టుకు విన్నవించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీం ధర్మాసనం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. కొవిడ్ వ్యాక్సినేషన్, అల్లోపతికి వ్యతిరేకంగా పతంజలి ప్రచారం చేసిందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆరోపించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. దీనిపై జస్టిస్ హిమా కోహ్లీ, అమానుల్లాతో కూడిన ధర్మాసనం విచారణ జరుపుతోంది. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా పంతజలిపై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అయితే, కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ, ఆరోపించిన తప్పుదోవ పట్టించే ప్రకటనలను పతంజలి ప్రింట్ మీడియాలో ప్రచురించింది. జనవరి 3, 2024న జరిగిన విచారణలో పతంజలిపై ధిక్కార చర్య తీసుకున్నందుకు బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ధిక్కార నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో.. ఇద్దరిని వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది. బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ క్షమాపణలు కోరారు. ఆ క్షమాపణలను కోర్టు తిరస్కరించింది. తప్పుడు ప్రకటనలపై క్షమాపణలు కోరుతూ పత్రికల్లో యాడ్స్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది. మళ్లీ 7న విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం పతంజలిని మందలించింది. ఆ తర్వాత విచారణలో బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణలకు వ్యక్తిగత హాజరు నుంచి సర్వోన్నత న్యాయస్థానం మినహాయింపును ఇచ్చింది. అనంతరం మే 14న తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం.. నేడు తీర్పు వెలువరించింది. కోర్టు ధిక్కరణ కేసును ముగిస్తూ తీర్పు వెలువరించింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినంగా వ్యవహరిస్తామని ఈ సందర్భంగా న్యాయస్థానం హెచ్చరించింది.

# తెలంగాణ రైతాంగానికి శుభవార్త

మూడో విడతలో లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు తీసుకున్న రుణాలను ప్రభుత్వం మాఫీ చేయనుంది. ఈ కార్యక్రమాన్ని సీఎం రేవంత్ ఖమ్మం జిల్లా వైరా మండలంలో ప్రారంభిస్తారు.

# నీటిపారుదల శాఖను గాడిలో పెడుతున్నాం

చెప్పారు. 'కాళేశ్వరం ప్రాజెక్టుకు గత ప్రభుత్వం రూ.లక్ష కోట్లు ఖర్చుపెట్టి లక్ష ఎకరాలకు సాగునీరు ఇవ్వలేదు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.27 వేల కోట్లు, సీతారామ ప్రాజెక్టుకు రూ.7,436 కోట్లు ఖర్చు చేసిన అప్పటి ప్రభుత్వం ఒక్క ఎకరాకీ నీళ్లు ఇవ్వలేదు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. కల్వకుర్తి, నె÷-టటెంపాడు, బీమా, కోయిల్‌సాగర్ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత నీటిపారుదల శాఖకు అధిక ప్రాధాన్యం ఇచ్చి నిధులు కేటాయిస్తున్నాం. భారాస నేతలు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారు. వై.ఎస్.ఆర్ హయాంలో రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్ ప్రాజెక్టు చేపట్టారు. కానీ, భారాస హయాంలో కమీషన్ల కక్కుర్తి కోసం ఆ ప్రాజెక్టును పక్కన పెట్టారు. ప్రాజెక్టు పూర్తి చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుందనే కారణంతో రీడిజైన్ చేశారు. ప్రాజెక్టుల పేర్లు మార్చి, ఖర్చు నాలుగింతలు చేశారని ఉత్తమ్ మండిపడ్డారు. కాంగ్రెస్ చేపట్టిన రాజీవ్, ఇందిరా ఎత్తిపోతలకు సుంకిశాలగా పేరు మార్చి రీ డిజైన్ చేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా ప్రాజెక్టులతో 2 వేల కోట్లతో 6 లక్షల ఎకరాలకు నీళ్లు వచ్చేవన్నారు. 19 వేల కోట్లతో సీతారామ నిర్మించారని....కమీషన్ల కక్కుర్తితో సీతారామ ఎస్టిమేషన్ ను పెంచారని ఆరోపించారు ఉత్తమ్. బీఆర్ఎస్ హయాంలో సీతారామ కాల్వలకు భూసేకరణ కూడా చేయలేదన్నారు ఉత్తమ్. సీడబ్ల్యూసీ పర్మిషన్ తామే తెచ్చామని కేటీఆర్ చెబుతున్నాడు..కానీ.. ఈ రోజు వరకు సీడబ్ల్యూసీ పర్మిషన్ పూర్తి స్థాయిలో రాలేదన్నారు. బీఆర్ఎస్ వి అన్నీ అబద్దపు ప్రచారాలేనని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సీతారామ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశామన్నారు. సీతారామ మోటర్లు బిగించింది తామేనని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులకు లక్షా 81 వేలు ఖర్చు చేశారని చెప్పారు ఉత్తమ్. బీఆర్ఎస్ పాలనలో ఇరిగేషన్ ను ఆగం చేశారని మండిపడ్డారు. ఇరిగేషన్ శాఖను గాడిలో పెట్టే పనిలో ఉన్నామన్నారు. కావాలనే ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. కాళేశ్వరంలో లక్ష కోట్లు ఖర్చు చేసినా ఎకరాకు నీళ్లియ్యలేదన్నారు. పదేళ్లు తూతూ మంత్రంగా పని చేశారని చెప్పారు. పదేళ్లు అధికారంలో ఉండి పెండింగ్ ప్రాజెక్టులు కూడా పూర్తి చేయలేదన్నారు. తాము పెండింగ్ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇస్తున్నామని ఉత్తమ్ చెప్పారు.

# అదానీ-సెబీ బంధం దేశంలోనే అతిపెద్ద కుంభకోణం

ప్రమేయంపై ఆరోపణలు గుప్పి?స్తూ, ప్రధానంగా తాము రెండు అంశాలపై దేశవ్యాప్త ఆందోళనలకు నిర్ణయించామని చెప్పారు. ప్రధాన మంత్రి పూర్తి ప్రమేయం ఉన్న అదానీ మెగా స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఫైనాన్షియల్ మార్కెట్ రెగ్యులేషన్ విషయంలో పూర్తిగా మోదీ రాజీపడ్డారని ఆరోపించారు. సెబీ బాస్ రాజీనామా చేయాలనేది కూడా తమ మరో డిమాండ్ అని చెప్పారు.

దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా ఆయా నగరాల్లోని ఈడీ కార్యాలయాలను ముట్టడిస్తామని తెలిపారు. సెబీ చైర్‌పర్సన్ మాధబి పురి బచ్‌పై ఆగస్టు 10న హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంచలన ఆరోపణలు చేసింది. అదానీ గ్రూప్ సంస్థల షేర్ల విలువను కృత్రిమంగా పెంచేందుకు వినియోగించిన మారిషస్ ఫండ్‌లలో మాధబి పురి, ఆమె భర్తకు వాటాలున్నాయని ఆరోపించింది. దీనిపై బచ్ ఘాటుగా స్పందించారు. ఇది వ్యక్తిత్వ హననమేనని అన్నారు. అదానీ గ్రూప్ సైతం హిండెన్‌బర్గ్ ఆరోపణలు కొట్టివేసింది. సెబీ చైర్‌పర్సన్‌తో కానీ, ఆమె భర్తతో కానీ తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తెలిపింది.

# బాన్సువాడలోనూ ఉప ఎన్నిక తప్పదు

కేటీఆర్ మండిపడ్డారు. బాన్సువాడ ఉప ఎన్నికల్లో కచ్చితంగా పోచారం ను ఓడిస్తామని చెప్పారు. త్వరలోనే ప్రశాంత్ రెడ్డి, ఇతర పార్టీ సీనియర్ నాయకులు సహా తాను బాన్సువాడలో పార్టీ శ్రేణులతో సమావేశం ఏర్పాటు చేస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. పార్టీని మోసం చేసి నాయకులు వెళ్లిపోయినప్పటికీ కార్యకర్తలు మాత్రం పార్టీ వీడలేదని?బీఆర్ఎస్‌కు కార్యకర్తలే కొండంత అండ అని ఈ సందర్భంగా కేటీఆర్ అన్నారు. ఉప ఎన్నికల్లో కచ్చితంగా పార్టీ మారిన వ్యక్తులకు ప్రజలు బుద్ధి చెబుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. గులాబీ జెండా మీద గెలిచిన పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ వీడినా? గ్రామాల్లో పార్టీ కార్యకర్తలంతా బీఆర్ఎస్ పార్టీతోనే ఉన్నారని పార్టీ శ్రేణులు కేటీఆర్‌కు తెలిపారు.

# డైట్ చార్జీలపై అధికార కమిటీ వేస్తాం

ఎక్స్‌గ్రేషియా తో పాటు గురుకుల సొసైటీలో వారి విద్యా హారతకు అనుగుణంగా ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగం ఇస్తాం. బాధిత కుటుంబాలకు ఇల్లు లేకుంటే ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించాను. మృతి చెందిన విద్యార్థుల పోస్టుమార్టం నివేదిక రాగానే దాని ఆధారంగా విచారణ జరిపిస్తాం.

పెద్దాపూర్ గురుకుల పాఠశాల లో నీటి కుంటలు చెత్తాచెదారం లేకుండా ప్రాంగణాన్ని అభివృద్ధి చేయడానికి టాయిలెట్స్ నిర్మాణం కోసం ఇతర సౌకర్యాలు కల్పించడానికి తక్షణమే రాష్ట్రప్రభుత్వం 50 లక్షలు మంజూరు చేసింది. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పక్కాభవనాలు డార్మెటరీ డైనింగ్ హాల్స్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించిన వెంటనే ఒక్కరోజు ఆలస్యం చేయకుండా నిధులు మంజూరు చేస్తానని అన్నారు.

# హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో
# నైపుణ్యం ఉన్న వైద్యులు లేరు...

**- హుజూరాబాద్ పరిధిలోని పెద్దాస్పత్రుల్లో వైద్యుల్లేరు - సదుపాయాలు అంతంత మాత్రమే**

**- ఏడాది క్రితం నుంచి సమస్యల పై గళం వినిపిస్తోన్న సబ్బని వెంకట్**

**హుజురాబాద్, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో "నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు" అనే పరిస్థితి నెలకొంది. ఆస్పత్రుల్లో వైద్యులు సరిపడా కాదు, కనీసంగా కూడా లేకపోవడం పై జనం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాగా, హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలోని, హుజురాబాద్, జమ్మికుంట మండల కేంద్రాలలోని, ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సదుపాయల, డాక్టర్ ల కొరత ఉందని, ఏడాది క్రితం నుంచి ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ 'జెన్‌ప్యాక్ట్' గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ చెప్తూనే ఉన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో, వంద పడకల ఆసుపత్రి కట్టించినంత మాత్రాన సరిపోదని, అందులో పది మంది నైపుణ్యం ఉన్న వైద్యులు కూడా లేరు అని, చాలా సందర్భాల్లో వెంకట్ ఉద్ఘాటించారు. కరోనా తర్వాత అందరినీ వెంటాడేది గుండెపోటు భయమని, గుండెపోటు వచ్చిన వెంటనే సరైన సమయంలో స్పందించి హాస్పటల్ కి తరలించిన కూడా హాస్పిటల్ లో సరైన గుండె వైద్య నిపుణులు, వైద్య పరికరాలు లేక ప్రజలు మృత్యువాత పడుతున్నారని వివరించారు. నెలలో కనీసం నియోజకవ్యాప్తంగా పదుల సంఖ్యలో చనిపోతున్న కూడా, అధికారులు, రాజకీయ నాయకులు పట్టించుకోవట్లేదని ఏడాది క్రితమే ఓ ఇంటర్వ్యూలో వెంకట్ వ్యాఖ్యానించారు.

### - సబ్బని పదునైన మాటలకు ఉలిక్కిపడుతున్న రాజకీయవర్గాలు

సబ్బని వెంకట్ మాట్లాడినా, అడుగేసినా రాజకీయ పార్టీల నాయకులు ఉలిక్కి పడుతున్నట్టు తెలుస్తోంది. సబ్బని ఏది మాట్లాడిన ఒక ట్రెండ్ సెట్ అవుతున్నదని, ఆయన పండ్ల మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం ప్రకటించి మద్దతుగా ఉంటానని ప్రకటించగానే, రాజకీయ కల్లోలం చెలరేగింది. ఆయనకు రాజకీయ ఆపేక్ష లేకున్నా, ఎందుకు ప్రకటించారు, అసలే బలమైన నేత, పేద, మధ్య తరగతి ప్రజలలో విపరీతమైన వ్యక్తిగతమైన ఇమేజ్ ఉన్న వెంకట్, అడుగు వేయగానే ఒకింత భయందోళనలకు గురై వెంటనే, రాజకీయ నాయకులు కూడా స్పందించాల్సిన అవసరం ఏర్పరిచారు. మొన్న కూడా ఆయన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య పరికరాలు, డాకర్ల కొరత గురించి ఒక వీడియో విడుదల చేయగానే, స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వారి పార్టీ ఆఫీసులో ఈ అంశం పైన మీడియా సమావేశం ఏర్పాటు చేశారంటే, వెంకట్, ప్రజలనే కాదు నాయకులను సైతం ఎంత ప్రభావితం చేస్తున్నారో అని ప్రజలు తీవ్ర చర్చ జరుపుతున్నారు.

### - జనం చూపు సబ్బని వైపు

ఈటల రాజేందర్ ను ప్రస్తుతం దాదాపుగా హుజురాబాద్ ప్రజలు, కార్యకర్తలు మర్చిపోయారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్ర మరువలేనిదే. హుజూరాబాద్ లో 20 ఏండ్ల కాలంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు కానీ, నిరుద్యోగుల కోసం పరిశ్రమలు, విద్యార్థుల కోసం కళాశాలలు నిర్మించలేదనే అభిప్రాయం ప్రతి యువకుడిలో నాటుకుపోయింది. అసెంబ్లీ ఎలక్షన్స్ లో ఈటల రెండు నియోజకవర్గాలలో పోటీ చేయడం, ఆయన మీద తీవ్ర వ్యతిరేకత వల్ల ఓడిపోయారు. ఆ ఎన్నికల్లో కౌశిక్ రెడ్డి గెలిచినా, కాంగ్రెస్ పార్టీ నుండి ప్రణవ్ మీద కొంత సానుభూతి ఉన్నా, నియోజకవర్గవ్యాప్తంగా రాజకీయ అనిశ్చితి నెలకొందన్న చర్చ ఉంది. నాయకత్వ లోపం స్పష్టంగా కనిపిస్తోంది. తద్వారా అన్ని పార్టీల నాయకులు, కార్యకర్తలు సబ్బని వైపు చూస్తున్నారు. ఆయన ఇప్పటికిప్పుడు రాజకీయ రంగ ప్రవేశం చేస్తే, అన్ని పార్టీలు ఖాళీ అయ్యే పరిస్థితి కనిపిస్తోందనేది రాజకీయ వర్గాల మాట. హుజూరాబాద్ ప్రజలు మాత్రం వెంకట్ ద్వారా ఒక కొత్త రాజకీయం చూస్తున్నారు. ఎప్పుడు, ఏ విధంగా అడుగులు వేస్తాడో అని, ఆయన వ్యూహం ఏంటో అర్థం కాక రాజకీయ నాయకులు తలలు పట్టుకుని ఆలోచన చేస్తున్నారు. ఆయన వస్తే సగం మంది 2వ స్థాయి నాయకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా





మారుతుందనే చర్చ ఉంది. మొత్తంగా సబ్బని వెంకట్ కరీంనగర్ జిల్లా రాజకీయాల్లో సంచలనంగా మారారు.

### - అజాతశత్రువు 'సబ్బని'

పదునైన మాటలతో ఎదుటివారిని ఆలోచింపజేసే విధంగా సబ్బని వెంకట్ మాట్లాడుతున్న తీరును, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజానీకం నిశితంగానే గమనిస్తోందని చెప్పొచ్చు. రాజకీయ వర్గాలతో పాటు, అన్ని వర్గాల ప్రజల్లో పేరు సంపాదించుకున్న సబ్బని వెంకట్, అజాతశత్రువుగా పేరు గాంచారు. సేవా కార్యక్రమాలతో, అందరి హృదయాలతో, స్థానం పొంది, ఆదరాభిమానాలు చూరగొన్న వెంకట్ ను, నాయకుడిగా చూడాలని కొందరు భావిస్తున్నారు. తాను రాజకీయ నాయకుడిని కాదని కేవలం 'నాయకుడి'నని సబ్బని వెంకట్ స్పష్టంగా పేర్కొంటున్నప్పటికీ, సమీప భవిష్యత్తులో ఆయన అడుగులు, ఆలోచనలు రాజకీయాల్లోకి వచ్చేలా ఉంటాయోమననే చర్చ అయితే రాజకీయ వర్గాల్లో జరుగుతోంది.

# నేడు జమ్మికుంట పట్టణం బంద్



**జమ్మికుంట, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** కరీంనగర్ జిల్లా, జమ్మికుంట పట్టణంలో, అయ్యప్ప స్వామి దేవాలయంలో, ఆలయ కమిటీ హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగినది. వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులకు



నిరసనగా, నేడు జమ్మికుంట పట్టణంలో బంద్ నిర్వహిస్తున్నట్లు హిందూ ఐక్యవేదిక ఒక ప్రకటనలు తెలియజేసింది. జమ్మికుంట పట్టణంలోని కిరాణం వర్తక వ్యాపార సంస్థలు బందు పాటించవలసిందిగా తెలియజేయడమైనది. దీనికి ప్రజలు, వ్యాపారులు సాధించగలరు కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో, అయ్యప్ప స్వామి దేవాలయం చైర్మన్ సిరిమల్ల జేయందర్, సామల ప్రతాపరెడ్డి, ఓబిసి మోర్చా కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, బోనగిరి రాజేందర్, మామిడాల మనోహర్, రావుల శ్రీనివాస్ స్వామి, మల్లయ్య స్వామి, సోమయ్య స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

**- జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి**



**జమ్మికుంట, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** మంగళవారం రోజున, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) జమ్మికుంట లో, పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు, మాదక ద్రవ్యాల నిర్మూలనకై, జమ్మికుంట పట్టణ సీఐ వరంగంటి రవి, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, డ్రగ్స్ అలవాటు పడినవారు కుటుంబానికి, సమాజానికి చెడు చేయడమే కాకుండా, చిన్న వయసులోనే ప్రాణాలను కోల్పోవాల్సి వస్తుంది. 100 సంవత్సరాల భవిష్యత్తుని, 100 రోజుల్లో కోల్పోవాల్సి వస్తుంది. వాటికి దూరంగా ఉండాలని, ఎవరైనా వాటిని పరిచయం చెయ్యాలని చూస్తే, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు లేదా పోలీస్ దృష్టికి తీసుకురావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం మరియు ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకటరెడ్డి, త్రివేణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షులు సదుల వినయ్ మృతి చాలా బాధాకరం

**- విద్యార్థి విభాగానికి తీరని లోటు..**

**- ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆడ్లూరి**







**జగిత్యాల/కోరుట్ల, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేకరి) :** జిల్లా ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు సదుల వినయ్ మృతి చాలా బాధాకరం విద్యార్థి విభాగానికి తీరని లోటు అని, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ,ప్రభుత్వ విప్ ఆడ్లూరి లు అన్నారు. కోరుట్లకు చెందిన కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు సదుల వినయ్ ఆదివారం సాయంత్రం మృతి చెందగా అతని అంత్య క్రియలు మంగళవారం కోరుట్ల లో నిర్వహించగా అట్టి కార్యక్రమానికి ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే మెడిపెల్లి సత్యం , కృష్ణారావు, తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొని సదుల వినయ్ తండ్రి సదుల ప్రకాష్ - వసంత, కొడుకులు , సందీప్ ,ప్రదీప్, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ.. ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు వినయ్ మృతి చాలా బాధాకరమని, విద్యార్థుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించి వాటి పరిష్కారంలో ముందుండేవారని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కూడా చాలా చురుకుగా పనిచేశారని, అలాంటి ఒక విద్యార్థి నాయకుడిని కోల్పోవడం జిల్లా కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి తీవ్ర సంతాపాన్ని తెలుపుతున్నా మని, వారికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుతున్నామని,అదే విధంగా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటుంటుందని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో కోరుట్ల మాజీ జెడ్పీ టీసి, కోరుట్ల కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ నయిమ్, ఏం డి వాజీద్, గుంటుక రాజు, సుముక్, ఒరిగల శ్రీనివాస్, చిపిరిశెట్టి రాజేష్, శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు ,నాయకులు ,యువకులు తదితరులు ఉన్నారు.

# పత్తి, వరి పంటల సాగులో..
# మెళకువలపై రైతులతో అవగాహన కార్యక్రమం

**జమ్మికుంట, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** మంగళవారం రోజున, కృషి విజ్ఞాన కేంద్రంలో, కృషి జాగరణ్ వారి ఆధ్వర్యంలో, ప్రత్తి మరియు వరి పంటల సాగులో, మెళకువల పై రైతులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కృషి జాగరణ్ వారు మరియు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి చేసుకున్న ఒప్పందం ప్రకారం, మిలినీయర్ ఫార్మర్ అఫ్ ఇండియా ఉత్సవాలలో భాగంగా, ప్రతి జిల్లాలో వున్న కృషి విజ్ఞాన కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా, మంగళవారం రోజున, కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంటలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేవికే సీనియర్ సైంటిస్ట్ మరియు హెడ్ డా. ఎన్ వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ, పత్తి మరియు వరి పంటలలో ప్రస్తుత వాతావరణాన్ని అనుసరించి, ఎటువంటి సేద్య మరియు సస్య రక్షణ చర్యలు తీసుకోవాలో వివరించారు. పర్యావరణానికి ఎటువంటి హాని కలగకుండా ఉండేలా, ఏ విధంగా చర్యలు చేపట్టాలి అనే అంశం పై రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం వ్యవసాయ రంగంలో, అధికంగా పురుగు మందులు వాడడం వల్ల, భూసారం క్షీణించడంతో పాటు, వాతావరణం కాలుష్యం అవుతుంది అని, అలాగే అటువంటివి ఆహారం గా తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు అధికంగా వస్తున్నాయని, కావున రైతులు అందరు తమ వంతు బాధ్యతగా మోతాదుకు మించి పురుగు మందులు వాడకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. అదే విధంగా కెవికే సేద్య మరియు సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్తలు జే విజయ్ మరియు డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, పత్తి మరియు వరి పంటలలో ఎరువులు, కలుపు యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం పైన రైతులకు వివరించడం జరిగింది. యూరియా మరియు ఇతర పోషకాలను భూసార పరీక్ష ఆధారంగా వచ్చిన ఫలితములను అనుసరించి, తగిన మోతాదులో మాత్రమే వేసుకోవాలి అని, అధికంగా వేసుకోవడం వల్ల భూసారం తగ్గుతుంది అని తెలిపారు. అలాగే సస్య రక్షణ లో భాగంగా, వివిధ పురుగులు మరియు తెగుళ్ళని తట్టుకోవడం కోసం, విత్తన శుద్ధికి ట్రైకోడర్మ మరియు సూడోమోనాస్ వంటి జీవ శిలీంధ్ర నాశనులను ఉపయోగించుకోవాలని, రసం పీల్చే పురుగులను అదుపులో పెట్టడానికి నీలి, పసుపు జిగురు అట్టలను వాడుకోవాలని, జాతీయ విత్తన ధ్రువీకరణ సంస్థ మార్కెటింగ్ మేనెజర్ నవ్యత మాట్లాడుతూ, వారి కార్యక్రమాలు మరియు వివిధ రకాల విత్తనాల లభ్యత, విత్తనోత్పత్తి లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గుర్చి వివరించారు. అదే విధంగా ధనుక కంపెనీ ప్రతినిధి కార్తికేయ మాట్లాడుతూ, వారి కంపెనీకి లో సంబంధించి వరి మరియు పత్తి పంటలలో కావలసిన వివిధ రకాల ఉత్పత్తుల గురించి రైతులకు వివరించారు. అలాగే మహీంద్రా కంపెనీ ప్రతినిధి నరేందర్ మాట్లాడుతూ, వ్యవసాయ యాంత్రీకరణ సాగు ఖర్చులను తగ్గించడంలో మరియు సమర్థవంతమైన వనరుల వినియోగం ద్వారా ఉత్పాదకతను పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుభ్ర సుమన్ మొహంతి కృషి జాగరణ్ ప్రతినిధి, డా. ఎన్ వేంకటేశ్వర రావు కేవికే ప్రధాన శాస్త్రవేత్త, డి శ్రీనివాస రెడ్డి సస్య రక్షణ విభాగ శాస్త్రవేత్త, జె విజయ్ సేద్య విభాగ శాస్త్రవేత్త, జి వేణు గోపాల్ ఉద్యాన విభాగ శాస్త్రవేత్త, ఆలేటి ప్రశాంతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త, డా. ఎల్ మహేష్ విస్తరణ విభాగ శాస్త్రవేత్త జాతీయ విత్తన ధ్రువీకరణ మేనేజర్ నవ్యత, ధనుక మరియు మహీంద్రా కంపెనీ ప్రతినిధులు, దేశీ డీలర్లు మరియు రైతులు పాల్గొన్నారు.






# ఘనంగా పట్టణ సమాఖ్య సమావేశం





**జమ్మికుంట, ఆగస్టు 13 (తెలంగాణ కిరణం విలేఖరి) :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని, జీవనజ్యోతి పట్టణ సమాఖ్య సర్వసభ్య సమావేశం, మంగళవారం రోజున, పట్టణ సమాఖ్య అధ్యక్షులు రాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మెన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్, మెప్మా డిఎంసి శ్రీవాణి, ఇంచార్జ టిఎంసి మానస, మల్లీశ్వరిలు హాజరైయ్యారు. ముందగా జీవితాన గెలుపుందిన ప్రార్ధన ఆలకించారు. ఈ సందర్భంగా, చైర్మన్ రాజేశ్వర్ రావు, కమీషనర్ మహమ్మద్ అయాజ్ లు మాట్లాడుతూ, పట్టణంలో ఉన్న 748 సంఘ సభ్యులు, ఆక్టివ్ గా తడి, పొడి చెత్తను వేరు చేయాలని, సంఘాలలో ఉన్న ఆర్పీలు తమ సభ్యులతో సమన్వయం అవుతూ డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు ప్రభలకుండ చూడాలని అన్నారు. మహిళా శక్తి కింద కేటాయించిన మహిళలను గుర్తించి, వారిని ఆర్థికంగా ఎదగాలని, కొంతమందిని గుర్తించారని, అదేవిధంగా, మిగతా సభ్యులు కూడా ఆర్థికంగా బ్యాంకు నుండి తీసుకున్న రుణాలతో కొంత మొత్తం ఆర్థిక ఎదుగుదలకు ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా, డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి లు మాట్లాడుతూ, మహిళ శక్తి కింద కేటాయించిన వెజ్ మరియు ఫ్రూట్, బేకరీ, డైరీ ప్రొడక్ట్స్, మైక్ సెట్, టెంట్ హౌస్, ఫాన్సీ స్టోర్, కిరాణం, సారీ రోలింగ్, ఫుడ్ ట్రక్స్, సంఘాల ప్రొడక్ట్స్ కింద 51 మందిని కేటాయించి, వారిని ఆర్థిక ఎదుగుదలకు ప్రభుత్వం తోడ్పడుతున్నట్లు తెలిపారు. పట్టణ అధ్యక్షురాలు రాణి మాట్లాడుతూ, అమ్మ ఆదర్శ పాఠశాలలో అభ్యున్నతికి తమ వంతు పాత్ర ఉండడం చాల సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల భాస్కర్, సీఎల్ ఆర్పీలు, ఆర్పీలు, ఒబిలు పలువురు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలు

**-తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసల తిరుపతి**



**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేకరి:** తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మంగళవారం రోజు ఆయన నివాసములో ఉమ్మడి రాష్ట్రాల ఐఎన్టీయూసీ కార్యదర్శి పూసల తిరుపతి మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించి జనక్ ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాజీ ఉప సర్పంచ్ నిమ్మరాజుల సాగర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేకరి:** ఇటివల కరింనగర్ లోని ప్రైవేట్ హాస్పిటల్ లో లింగాపూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ నిమ్మరాజుల సాగర్ కి స్టోన్ సర్జరి అయి ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్నా విషయాన్ని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరు కంటి చందర్ తెలుసుకొని నిమ్మరాజుల సాగర్ ను లింగాపూర్ గ్రామంలోని తన నివాసానికి వెళ్లి తన ఆరోగ్య బాగోగులు తెలుసుకొని పరామర్శించారు. వారి వెంటా బి ఆర్ ఎస్ నాయకులు అంతర్గాం జెట్పీటీసీ ఆముల నారాయణ, రామగుండం పట్ట అద్యక్షులు బొడ్డుపెల్లి శ్రీనివాస్, సినీయర్ నాయకులు నారాదాస్ మారుతి,మరియు పాలాడుగుల కనకరాజ్ ,వడ్లకొండ మహేందర్, మరియు లింగాపూర్ నాయకులు అర్షణపల్లి శ్రీనివాస్ , అర్షణపల్లి శ్రీకాంత్, ఇరికిల్ల శ్రవణ్, సుద్దాల నరేశ్ తదితరులు ఉన్నారు.

## కోరపెల్లి రామస్వామి ఆఖరి మజిలీ యాత్రకు సహాయం

### -సహాయం అందించిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్



**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేకరి:** రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 28వ డివిజన్ వినోబా నగర్ కు చెందిన కోరపెల్లి రామస్వామి అనే 60 సంవత్సరాల వృద్ధుడు మంగళవారం రోజున అనారోగ్యంతో మరణించారని రామస్వామి యొక్క అంతిమ యాత్రకు పాడే సామాన్లు కావాలని సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు స్థానికులు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా పాడేకు సంబంధించిన అన్ని సామాన్లు వినోబా నగర్ లోని మృతుని ఇంటి వద్దకు పంపించరని స్థానికులు తెలిపారు రామస్వామి యొక్క కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుపగానే సహాయం చెయ్యడానికి ముందుకు వచ్చిన సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సభ్యులందరికీ మరియు ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ కు వినోబా నగర్ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు రామగుండం నియోజకవర్గంలో పేదవారు ఎవరు చనిపోయిన మడిపెల్లి మల్లేష్ కు ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు చనిపోయిన వారి అంతిమ యాత్రకు కావల్సిన పాడే సామాన్లు పంపిస్తూ బాధిత కుటుంబాలకు సేవ స్ఫూర్తి ఫౌండేషన్ అధ్యక్షులు మడిపెల్లి మల్లేష్ ఒక భరోసాగా ఉంటున్నరని స్థానికులు కొనియాడారు సేవ స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపించి ఎంతో మంది నిరుపేదలకు సహాయం అందిస్తున్న మడిపెల్లి మల్లేష్ ను పలువురు అభినందించారు

## సీఅండ్ఎండి సింగరేణి కార్మికులకు ఒక న్యాయం..

### - కాంట్రాక్ట్ కార్మికులకు ఒక న్యాయమా..?

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి సూటి ప్రశ్న..




**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేఖరి:** పన్నూర్ గ్రామానికి చెందిన ఆడెపు శ్రీకాంత్ అతన్ని పరామర్శించడం జరిగింది ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ఓసిపి 1 హెచ్డి ఓబి కంపెనీలో ఇటీవల బ్లాస్టింగ్ లో గాయపడ్డ కాంట్రాక్ట్ కార్మికుడు అయినా శ్రీకాంత్ ను ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు సింగరేణిలో పెర్మనెంట్ కార్మికులకు ప్రమాదం జరిగితే సింగరేణి అధికారులు బలరాం నాయక్ డైరెక్టర్ పా జిఎంలు వారికి న్యాయం చేస్తున్నారు. పెర్మనెంట్ కార్మికుల ఒక న్యాయం కాంట్రాక్టు కార్మికులకు న్యాయమా వీరి పట్ల నిర్లక్ష్యం వహించడం తగదని ఆయన అన్నారు. కంపెనీలో జరుగుతున్న కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి కాంటాక్ట్ కార్మికుడికి కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడిందని అతనికి మెరుగైన వైద్యం అందించడంలో ఓబి కంపెనీ నిర్లక్ష్యం స్పష్టంగా తెలుస్తుందని సింగరేణి అధికారులు కూడా దీనిలో స్పందించకుండా ఓబి కాంట్రాక్టర్లు చేస్తున్న అరాచకాలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల వైఖరి చూస్తుంటే దీంట్లో అంతర్యం ఏమిటని ఆయన సూటిగా ప్రశ్నించారు సింగరేణిలో హెచ్డి కంపెనీలో జరుగుతున్న ప్రమాద విషయాలను బొగ్గు గనుల శాఖ కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి గారికి దృష్టికి తీసుకువెళ్తానని ఆయన అన్నారు. విధంగా జరిగినప్పటికీ కళ్ళు పోయే పరిస్థితి ఏర్పడినప్పటికీ ఏ అధికారి కూడా ఇంతవరకు స్పందించడం లేదు సింగరేణి సిఎండి బలరాం నాయక్ ఇక్కడ సందర్శించక పోవడం డైరెక్టర్ పా కనీసం ఆర్ జి త్రీ అధికారులు కూడా శ్రీకాంత్ని పరామర్శించకపోవడం బాధాకరం అని ప్రశ్నించారు ఇప్పటికైనా కాంటాక్ట్ కార్మికులకి హైదరాబాదులో కార్పొరేట్ హాస్పిటల్ మెరుగైన వైద్యం అందించాలని ఆయన డిమాండ్ చేశారు అతని కుటుంబానికి 50 టూ లక్షల రూపాయలు డిపాజిట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు కాంటాక్ట్ లో కాంట్రాక్టు కార్మికుల నిర్లక్ష్యం పట్ల స్థానిక అధికారులు సింగరేణి అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట రామగిరి మండలం బిజెపి అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ పట్టణ శాఖ అధ్యక్షుడు తీగల శ్రీధర్ వారితోపాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చిన్ననాటి నుండే క్రమశిక్షణ ను అలవరచుకోవాలి



**ధర్మపురి, ఆగస్టు 13, (తెలంగాణ కిరణం విలేఖరి):** విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ నైతికతను అలవరచుకోవాలని ముప్కాల్ ఎస్సై చిటన్నోజు భాస్కర్ చారి చరవాణి ద్వారా సందేశాన్ని అందించారు. మంగళవారం మండలం లోని తుమ్మెనాల గ్రామానికి చెందిన భాస్కర్ చారి తమ ఊరి మీద మమకారం తో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు వితరణ చేయగ వారి తండ్రి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సంధర్భంగా వారు చరవాణి ద్వారా విద్యార్థుల తో మాట్లాడుతూ విద్యతో పాటు క్రమశిక్షణను, సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాశేట్టి శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు సముద్రాల శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవలు అందించే అధికారులకు మంచి గుర్తింపు ఉంటుంది

### - ఆర్టిఓ రంగారావు



**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేకరి:** ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులకు మంచి గుర్తింపు ఉంటుందని జిల్లా రవాణా శాఖ అధికారి ఆర్ టి ఓ రంగారావు అన్నారు, రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ ఇక్కడి నుండి బదిలీపై పాల్వంచ చెక్ పోస్టుకు వెళ్లిన భీమ్ సింగ్, అదేవిధంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యుడు శ్రీరామ్ ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ ప్రవీణ్ కుమార్ ఇక్కడి నుండి మంచిర్యాలకు బదిలీపై వెళ్లడంతో వారిని టి టి ఎస్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఘనంగా సన్మానించారు, అదేవిధంగా రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన కే సంతోష్ రెడ్డి కి ఘనంగా సన్మానించి స్వాగతం తెలిపారు, ఈ సందర్భంగా ఆర్టీవో రంగారావు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ సరి అయిన సేవలు అందించి ప్రజల నుండి మంచి గుర్తింపు పొందాలని సూచించారు, ఈ కార్యక్రమంలో టి టి ఎస్ కాలనీ జెడ్పి స్కూల్ గ్రౌండ్ వాకర్ అసోసియేషన్ నాయకులు భాను ప్రసాద్ ,ఏ బి సి రెడ్డి ,ఏ రాజేశం, అంజయ్య, కిషన్ రావు ,మేకల మల్లేశం ,దాడి శ్రీనివాస్ శ్రీనాథ్, వెంకటరెడ్డి, టీవీఎస్ రవి, జనార్ధన్, జక్కం సత్యనారాయణ, సంజీవరెడ్డి, రఘు, శ్యామ్ ,పని కృష్ణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ



**(గోదావరిఖని) ఆగస్టు 13 తెలంగాణ కిరణం విలేకరి:** స్థానిక మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు "హర్ గర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ జంక్షన్ వద్ద నుండి రాజేష్ టాకీస్ ప్రధాన చౌరస్తా వరకు జాతీయ జెండాలతో భారత్ మాతాకీ జై వందేమాతరం అను నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం విద్యార్థిని విద్యార్థులకు జాతీయ జెండాను పంపిణీ చేసి ప్రతి ఇంటి ఇంటికి జాతీయ జెండాను పెట్టాలని వారిని కోరారు అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి జరిపిన ప్రయాణం చాలా సుదీర్ఘమైనది మరియు కఠినమైనది, ఒక స్వతంత్ర భారతాన్ని కలగన్న ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల పట్టుదలతో ఒక్క తాటి మీదకి వచ్చి.. మహాత్మ గాంధీ యొక్క హింసారహిత నిరసన నుండి భగత్ సింగ్ యొక్క నిప్పు కనికలు చిందే తిరుగుబాటు వరకు, ప్రతి ఒక్కరు దేశ కాంక్ష స్ఫూర్తికి తోడ్పడారు. అణిచివేతను ఎదిరించిన వారి కథలు, దశాబ్దాల తరువాత కూడా, మన కళ్లలో కన్నీళ్లు తెప్పిస్తాయి. భావితరాలు స్వేచ్ఛ గాలి పీల్చేందుకు, ప్రాణాలు సైతం అర్పించేందుకు సిద్ధంగా ఉన్న యువకులు, యువతుల జ్ఞాపకాలు మనల్ని ఉద్వేగభరితులుగా మారుస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం కృతజ్ఞతా భావాన్ని కూడా మేల్కొలుపుతుంది. మన స్వేచ్ఛను పొందేందుకు తమ ప్రాణాలను అర్పించిన వారికి మనం ఎప్పటికీ రుణపడి ఉన్నాం. వారి ప్రయాసల ఫలితాలు చూడకుండా, తమ అందరిదీ ప్రాముఖ్యం తక్కువ కాకపోయినా, చరిత్ర పుస్తకాలలో వారి పేర్లు లేకపోవచ్చు. వారి త్యాగాలు, వారికీ సరైన గౌరవం ఇవ్వాలని, భారతదేశాన్ని మెరుగుపరచడంలో మన బాధ్యతను గుర్తు చేస్తాయి. స్వాతంత్ర్య దినోత్సవం అంటే, కేవలం గతాన్ని స్మరించడం మాత్రమే కాదు, భవిష్యత్తును నిర్మించడం. మనం స్వేచ్ఛలో బతకడానికి ఇచ్చిన స్వతంత్ర స్వేచ్ఛను మన తర్వాతి తరాలకు సంరక్షించేందుకు, సంరక్షించే బాధ్యత గురించి గుర్తుచేసే భావోద్వేగపూరిత అని వారు అన్నారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు హన్మంతు గౌడ్, చెన్నూరి అసెంబ్లీ ప్రబారి క్యాతం వెంకటరమణ, కోమల మహేష్, అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ మరియు మండల అధ్యక్షులు కొడూరి రమేష్, జనగామ భూమయ్య, గోపగాని నవీన్ గౌడ్, మిట్టపల్లి సతీష్ ,బానాల స్వామి, మామిడాల శ్రీనివాస్, నాయకులు తడగొండ నరసయ్య, పిడుగు క్రిష్ణ, మచ్చ విశ్వాస్, పంగ రవి, మామిడి వీరేశం,కోమ్మ స్వామి, మేరుగు శ్రీనివాస్, అందె రాజ్ కుమార్, ఐత పవన్, ఈదునూరి చిరంజీవి, సిలివేరు అంజి, పల్లికొండ నర్సింగ్ ,పూర్ణచందర్,జక్కుల ప్రవీణ్ ,ఆకాశ్ గౌడ్, బియ్యాల మహేందర్, బొడ్డుపల్లి రంజిత్,బుంగ మహేష్ ,దాసరి ఉషాల్, నాగేంద్రబాబు, గంగరాజు, శ్రీను ,శంకర్, మొగిలి, పద్మ ,అపర్ణ,సంపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## మహా చండీయాగ నిర్వహణ కార్యక్రమం



**సిరిసిల్ల, ఆగస్టు13, (తెలంగాణ కిరణం విలేకరి):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలోని ఈనెల 16వ 17 వ 18 వ తేదీలలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహా చండీయాగం నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన సిరిసిల్ల పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి పద్మశాలి కళ్యాణ భవన్ అధ్యక్షుడు గుండ్లపల్లి శ్రీనివాస్ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుజ్జే తార సిరిసిల్ల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య బొజ్జ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందూ విద్రోహక శక్తుల దాడులు అరికట్టాలి

### - ధర్మపురిలో బంద్ సంపూర్ణం





**ధర్మపురి, ఆగస్టు 13, (తెలంగాణ కిరణ విలేఖరి):** బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక పరిస్థితుల్లో హిందువులపై జరుగుతున్న నరమేధాన్ని, హిందూ విద్రోహ శక్తుల దాడుల ను అరికట్టాలని ధర్మపురి హిందూ ఐక్య వేదిక డిమాండ్ చేసింది. మంగళ వారం ధర్మపురి పట్టణంలో ధర్మపురి హిందూ ఐక్యవేదిక పిలుపుమేరకు ధర్మపురి లోని అన్ని హిందూ సంఘల ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మపురి సంపూర్ణ బందు ను వర్తక ,వాణిజ్య సంఘాలు,పాఠశాలలు స్వచ్ఛందంగా పాటించాయి. బంద్ కు సహకరించిన ధర్మపురి పట్టణ, వర్తక వాణిజ్య సంఘాలు ధర్మపురి హిందూ ఐక్య వేదిక కృత్ఞతలు తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూ బంగ్లాదేశ్ దాడులను రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. ఆనంతరం స్థానిక శివాజీ విగ్రహం వద్ద నుండి నంది చౌక్ గాంధీ చౌక్ వరకు హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు.

## జూలూరు రచించిన "మా వాటా మాకే " పుస్తకావిష్కరణ

### - చట్ట సభల్లో, స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ల కు కల్పించాలి



**కరీంనగర్ ఆగస్టు 13, (తెలంగాణ కిరణం విలేకరి):** తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ బ్రహ్మశ్రీ జూలూరి గౌరీశంకర్ చే రచింపబడిన "మా వాటా మాకే"పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం రోజున కరీంనగర్ పట్టణంలో ఆవిష్కరించారు. కరీంనగర్ జిల్లా బీసీ కుల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో జిల్లా, నగర విశ్వబ్రాహ్మణ సంఘం, పద్మశాలి సంఘం, గౌడ సంఘం, ముదిరాజ్ సంఘం, స్వర్ణకార సంఘం, రజక, మేధర, మున్నూరు కాపు ,చేనేత, నాయి బ్రాహ్మణ, ,శాలివాహన, వెల్డింగ్ అసోసియేషన్ ,కార్పెంటర్ అసోసియేషన్, వోప, విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం , రచయితల వేదిక, ఉద్యోగ సంఘాల, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘల ఆధ్వర్యంలో ఆయా కుల సంఘ నాయకుల చే పుస్తకావిష్కరణ నిర్వహించడమే కాకుండా రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఏకకాలంలో ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీసంఘాల నేతలు మాట్లాడుతూ అత్యధిక జనాభా కలిగిన బీసీలకు చట్టసభల్లో , స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఆది మల్లేశం పటేల్, జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం కన్వీనర్ శ్రీరామోజు రవీంద్ర చారి, పట్టణ కన్వీనర్ తిప్పారపు శ్రీనివాస్, ధరణి యూట్యూబ్ ఛానల్ అధినేత సదాశ్రీ శ్రీమంతుల గారు, విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షులు పాములపర్తి వేణుగోపాల్, కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిర్యాల బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి హయగ్రీవ చారి ,జిల్లాస్వర్ణకార సంఘం అధ్యక్షులు కడార్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి కట్ట జగన్ , నగర స్వర్ణకార సంఘం అధ్యక్షులు రావుల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కడార్ల చంద్రశేఖర్, రాష్ట్ర నాయకులు కట్టా శ్రీకాంత్ ,వేగ్గలం రామకృష్ణ, కడార్ల వెంకటాచారి, గంగిపల్లి గ్రామ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, వోప రాష్ట్ర కన్వీనర్ వేములవాడ ద్రోణాచారి , రాష్ట్ర రచయితల వేదిక అధ్యక్షులు గాజోజు నాగభూషణం , విశ్వబ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులు చింతపల్లి తిరుమల చారి, ప్రధాన కార్యదర్శి యాష్వాడ రాకేష్ శర్మ, రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి బ్రహ్మాచారి, నగర విశ్వబ్రాహ్మణ సంఘం కో కన్వీనర్ కళికోట మోహన్, మునిగంటి సంపత్ వెంగళం రమేష్,ఎరోజు గణేష్ , శ్రీరామోజు బ్రహ్మాచారి,సుమన్ ఈశ్వరోజు సంతోష్,కనపర్తి శ్రవణ్, నాగరాజు ముతోజు సురేష్,క్రాంతి ఆయా కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు..

## రాజన్న హుండీ ఆదాయం లెక్కింపు



**వేములవాడ ఆగస్టు 13, (తెలంగాణ కిరణం విలేకరి):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో హుండీల ద్వారా 33రోజులలో వచ్చిన ఆదాయాన్ని మంగళవారం రోజున ఆలయ ప్రాంగణంలో ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో లెక్కించారు. నగదు రూపంలో ఒక కోటి, 31లక్షల,19వెయిల, 460రూపాయిలు, బంగారం 92గ్రాములు, వెండి 9కిలోల, 600మిలిగ్రాములు వచ్చినట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కె వినోద్ రెడ్డి తోపాటు ఏఈఓ లు, పర్యవేక్షకులు, ఆలయ సిబ్బంది తో పాటుగా ఏసీ కార్యాలయం పరిశీలకులు సత్యనారాయణ లతోపాటు, శ్రీ శివ రామకృష్ణ భజన మండలి సేవా సమితి హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది భద్రత ఏర్పాట్లు చూసారు.

## సుంకిశాల ప్రాజెక్టును సందర్శించిన బీజేపీ ఎమ్మెల్యేలు

### - మేఘా పై కేసు ఎందుకు నమోదు చేయడంలేదు

భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేల బృందం నల్గొండ జిల్లాలోని పెద్దవూర మండలం వద్ద నిర్మిస్తున్న సుంకిశాల ప్రాజెక్టును సందర్శించారు ఈ సందర్భంగా బీజేపీ శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ సంఘటన జరిగి ఇన్నిరోజులు ఎందుకు గోప్యంగా ఉనీ చారు. సదర్ కాంట్రాక్టర్ ను రక్షించడం కోసమా . మేఘా కృష్ణా రెడ్డి తనకు ఇష్టం వచ్చినట్లు ఈ ప్రాజెక్టు పనులు. చేస్తున్నారు.. అసలు టన్నెల్ ఓపెన్ చేసియేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్రీ మెన్ కమిట్ వేస్తా అని అంది అది ఏమైందని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు పునర్ నిర్మాణం ఖర్చులు ఎవరు భరిస్తారు. కాంగ్రెస్ మంత్రులు మాత్రం చిన్న సంఘటన అని అంటున్నారు. మంత్రులు నివేదికను బయట పెట్టాలి. ఒక వేళ ఈ ప్రమాదం పని జరిగేటప్పుడు ప్రాణ నష్టం జరిగేది. మేఘా కాంట్రాక్టర్ అసలు నాణ్యమైన పనులు చేయదు అని అన్న రేవంత్ రెడ్డి మళ్ళీ వారికి ఎలా పనులు కేటాయిస్తున్నారు. మంత్రులు ఈ ఘటన పై సమీక్ష కూడా చేయలేదు. మేఘా కాంట్రాక్టర్ పై కేసులు ఎందుకు నమోదు చేయడం లేదని నిలదీసారు.

## ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు



హైదరాబాద్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 475 దరఖాస్తులు అందాయి. రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 120, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 60, సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 53, పంచాయత్ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 38, పౌరసరఫరాల శాఖ కు సంబంధించి 36, ఇతర శాఖలకు సంబంధించి 168 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

### - గ్రీవెన్స్ డే సంధర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల :** గ్రీవెన్స్ డే సంధర్భంగా వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశించారు.. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఎస్పీ అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని ఎస్పీ తెలిపారు.

## రాంకీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరం

### - ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ ఫార్మసిటీ ఎండి డా''పిపి లాల్ కృష్ణ







**పరవాడ :** రాంకీ ఫౌండేషన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం రాంకీ పరిపాలన కార్యాలయ ఆవరణలో విశాఖ ఫార్మాసిటీ సహకారంతో రోటరీ క్లబ్ సౌజన్యంతో ఉచిత రక్త దాన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఫార్మాసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డా''పి.పి. లాల్ కృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లాల్ కృష్ణమాట్లాడుతూ భారత దేశంలో అవసరమైన మేరకు రక్త నిది కేంద్రం నందు రక్తం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెనుక బడిన జిల్లాలు ఉమ్మడి విశాఖ , విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో గర్భిణీల ప్రసవ సమయంలో రక్తం అందక చాలా మంది మహిళలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు.ఈ సమస్య ను అధిగమించాలి అంటే ప్రతి ఒక్క పౌరుడు సంవత్సరానికి కనీసం 3 సార్లు రక్త దానం చేయాలని కోరారు . ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నందుకు రాంకీ ఫౌండేషన్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఛైర్మెన్ కె. శ్రీనివాస రావు , విశాఖ ఫార్మాసిటీ డీజీఎం. గిరిధర్ భక్షి , రాంకీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ డాక్టర్ కె .శ్రీకాంత్ , విశాఖ ఫార్మాసిటీ , రాంకీ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.కాగా ఈ ఉచిత రక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

### - మాదక ద్రవ్యాల వల్ల కలుగు నష్టాలపై అవగాహన కల్పించాలి
### - గంజాయి సాగు, రవాణా జరగకుండా గట్టి నిఘా ఏర్పాటు చేయాలి
### - మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్

**పెద్దపల్లి** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మాదక ద్రవ్యాల డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశా న్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో గంజాయి సాగు జరగకుండా వ్యవసాయ విస్తరణ అధికారులతో తనిఖీ చేయించాలని, మారు మూల గ్రామాలు , బార్డర్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గంజాయి మొక్కలు కనిపిస్తే పోలీసు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అటవీ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని అదనపు కలెక్టర్ డ్రగ్ ఇన్స్ పెక్టర్ కు సూచించారు. జిల్లాలో ఉన్న విద్యా సంస్థల్లో విద్యార్థుల అలవాట్లను పరిశీలించాలని, మాదక ద్రవ్యాల వాడకం వల్ల వచ్చే నష్టాలను వివరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోకి మాదక ద్రవ్యాలు, గంజాయి రవాణా కాకుండా చెక్ పోస్టుల వద్ద పకడ్బందీ నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. డ్రగ్స్ తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియజేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య పెద్దపల్లి ఏసిపి జి. క్రిష్ణ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డ్రగ్స్ ఇన్స్ పెక్టర్ పి.శ్రావణ్ కుమార్, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, జిల్లా విద్యా శాఖ అధికారి డి.మాధవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా రవాణా అధికారి, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



## రెండో రోజూ కొనసాగిన ఏరియా ఆస్పత్రి సిబ్బంది ధర్నా




**తాడేపల్లిగూడెం** మూడునెలల జీతం బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది తమ నిరసనను రెండో రోజు కూడా కొనసాగించారు.గళవారం ఏరియా ఆస్పత్రి ఎదుట ఎ.ఐ.టి.యు.సి. అనుబంధ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఆస్పత్రిలో సెక్యూరిటీ , శానిటేషన్ , విభాగాల్లో పనిచేస్తున్న సిబ్బందికి కాంట్రాక్టర్ బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈపిఎఫ్ సంస్థకు కాంట్రాక్టర్ తన వంతు ప్రీమియం వెంటనే జమ చేయాలని , ఆస్పత్రిలో సిబ్బంది సంఖ్యను పెంచాలని కోరారు.ఎ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి కే.లక్ష్మి నారాయణ ( కే.ఎల్.) మాట్లాడుతూ జీతాలు రాకపోవడంతో కార్మికులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని బకాయిలు వెంటనే చెల్లించేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏరియా ఆస్పత్రి కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని , వారి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.యూనియన్ నాయకులు జి.సురేష్ , రాంబాబు , శ్రీనివాస్ , ధనాల వెంకటలక్ష్మి, ఎం. నాగమణి , చిన్నా మయూరి, జి. వెంకటలక్ష్మి , తదితరులు నాయకత్వం వహించారు.

## శ్రీకాళహస్తిలో మువెన్నెల జెండా రెపరెపలు

### - 300 అడుగుల జెండాతో భారీ ర్యాలీ



**శ్రీకాళహస్తి** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని నాలుగు మాడ వీధుల్లో మంగళవారం మువెన్నెల జెండాలతో రెపరెపలాడింది వీధులు వందేమాతరం జై భారత మాత అంటూ నినాదాలు మిన్ను ముట్టాయి. పాఠశాలల విద్యార్థులు పార్టీ కార్యకర్తలు నాయకులతో కిక్కిరిసింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి,రాష్ట్ర బిజెపి మీడియా ప్రతినిధి కోలా ఆనంద్, ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులు పార్టీ కార్యకర్తలతో హర్ ఘర్ తిరంగా మహోత్సవం ను నిర్వహించారు. బేరివారి మండపం వద్ద ర్యాలీని ప్రారంభించే ముందు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సమయంలో మన దేశ ఖ్యాతిని అభివృద్ధిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పటానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం వర్ణించ నలవి కాదన్నారు దేశమంతా ఓ పండువ గా నిర్వహించుటకు దేశంలోని ప్రతి ఇంటి మీద మువ్వెనెల జెండాలను ఎగుర వేయటానికి తీసుకున్న నిర్ణయంతో ప్రతి ఇంటి మీద జెండా రెపరెపలాడుతుందన్నారు 300 అడుగుల జెండా ప్రత్యేకాకర్షణ శ్రీకాళహస్తిలో మంగళవారం ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుదీర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా మహోత్సవానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చింది

## రాళ్లవాగుపై వెంటనే బ్రిడ్జి నిర్మించాలి

### - కలెక్టర్ కి వినతి పత్రం అందించిన టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షులు సంజయ్ కుమార్



**మందమర్రి** మందమర్రి మండలం లో గల ఊరు మందమర్రి, మామిడి గూడెం పెద్దధర్మారామ్ లో రాళ్ల వాగు ప్రతి సంవత్సరమ్ వర్ష కాలంలో పక్కనే ఉన్న మందమర్రి కి రాకపోకలు ఉండవు.పిల్లలు స్కూల్ కి పోవడం మానేస్తారు, గర్భిణీ ఎంతో మంది హాస్పిటల్ కి పోలేక ప్రాణాలు కూడా పోగొట్టుకున్న రు నిత్యావసరసరుకులు కూరగాయలు కూడా పోవాలంటే 15కిలోమీటర్లు తిరిగి పోవాలి... ఒకరిద్దరు ముసల్లోలు వాగులో కొట్టుకు పోయిన సందర్బలు కూడా ఉన్నాయ్..ఊరు ప్రజలు మందమర్రి టీడీపీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కీ తమ బాధలు చెప్పుకోవాడినికి వెళ్లిన సందర్బంగా కలెక్టర్ అందుబాటులో లేక జాయింట్ కలెక్టర్ కి ప్రజలు తమ బాధను నేరుగు చెప్పుకున్నారు.

ఈ విషయం కలెక్టర్ దుష్టికి తీసుకెళ్లి తొందర్లోనే పరిస్కారం అయ్యేలా చూస్తాము అని హామీ ఇచ్చినారు.ఈ కార్యక్రమం లో టీడీపీ రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి.. ఎండీ శారీఫా, టీడీపీ మందమర్రి పట్టణ అధ్యక్షులు వాసాలు సంపత్ టీడీపీ కారం రాజు, జయశ్రీ , జూపాక సంధ్య, నర్సయ్య, రసూల, తిరుపతి,నాగలక్ష్మి,ఓదెలు, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 30లోగా సి.ఎం.అర్.డెలివరీ లక్ష్యాలు సాధించాలి

**జయశంకర్ భూపాలపల్లి :** సెప్టెంబర్ 30 వ తేదీ వరకు సి.ఎం.ఆర్ డెలివరి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ రైస్ మిల్లర్లును ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో సి ఎం ఆర్ ప్రక్రియ వేగవంతం చేయుటపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో వానాకాలం 2023 కు సంబంధించిన 16 వేల మెట్రిక్ టన్నుల సి.ఏం.ఆర్ పెండింగ్ లో ఉందని సెప్టెంబర్ 30 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మార్కెట్ లో రా రైస్ కు ఎక్కువ డిమాండ్ ఉందని మిల్లర్లు ఎంత ఎక్కువగా మిల్లింగ్ చేస్తే అంత తొందరగా రానున్న వానాకాలం పంటకు మిల్లర్లు సిద్ధంగా ఉండొచ్చని అన్నారు. మిలర్లతో ప్రతి 15 రోజులకు ఒకసారి మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మిల్లర్లు సి.ఏం.ఆర్ డెలివరి లో జాప్యం వహిస్తే అట్టి ధాన్యాన్ని మరొక మిల్లుకు కేటాయిస్తామని అన్నారు.క్రమం తప్పక మిల్లులు పని చేయాలని రేపటి నుండి రెవెన్యూ అధికారులు మిల్లింగ్ తీరును తనిఖీ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల సంస్థ డి ఎం రాగ వేందర్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద సృష్టిద్దాం

### - పిఓపిఆర్డిఎమ్ వెంకటేష్.



**తాడేపల్లిగూడెం :** గ్రామాలలో కుళ్ళి పేరుకుపోయే చెత్తను ఒక పద్ధతి ప్రకారం వేరు చేయడం ద్వారా సంపద సృష్టించవచ్చని తాడేపల్లిగూడెం వెంకటేష్ పేర్కొన్నారు. పారిశుధ్యం పై సర్పంచులకు కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు జగన్నాధపురం ఎస్డబ్ల్యూఎం షెడ్డు వద్ద మంగళవారం శిక్షణ కార్యక్రమం కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త ఏ విధంగా సేకరించాలి సేకరించిన చెత్తను ఎలా వేరు చేయాలి దాని నుంచి ఎలా సంపద సృష్టించవచ్చు అనే అంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జగన్నాధపురం సర్పంచ్ ఉండ్రాజవరపు చంద్రిక అధ్యక్షత వహించగా గ్రామంలోని సర్పంచులు కార్యదర్శులు, రిసోర్స్ పర్సన్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విశ్వనాథ్



**తాడేపల్లి గూడెం :** తాడేపల్లిగూడెం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా విశ్వనాథ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల ముందు కృష్ణాజిల్లాకు ఎంపీడీవో గా బదిలీ అయిన ఆయన ఎన్నికల అనంతరం ఎవరి స్థానాల్లోకి వారు వెళ్లాలని ఉన్నతాధికారుల ఆదేశాలతో తిరిగి తాడేపల్లిగూడెం ఎంపీడీవో గా విశ్వనాథ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు పిఒపిఆర్డిఎమ్ వెంకటేష్,ఏవో సుజాత, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.

## స్వాతంత్ర సమర యోధుల విగ్రహాల శుద్ధి

**అదిలాబాద్** స్వాతంత్ర దినోత్సవం రోజున ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ సమైక్యతను చాటాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు ఘర్ ఘర్ కు తిరంగా కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమర యోధుల విగ్రహాలను శుద్ధిచేసి శుద్ధి చేశారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఆ తర్వాత ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ...బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కల్పించడానికి ఎందరో మంది పోరాటం చేసి అమరులై దేశానికి స్వాతంత్రం తీసుకువచ్చారని గుర్తు చేశారు. అమరవీరులను స్మరించుకొని ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాలు, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన జాతీయ జెండా

**కడప** కడప గడపలో జాతీయ జెండా రెపరెపలాడింది.దేశభక్తి చాటుతూ సాగిన ర్యాలిని నిర్వహించారు.ర్యాలీలో వేలాదిగా పాల్గొన్న విద్యార్థులు మహిళలు .. జాతీయ భావాన్ని చాటి చెప్పారు.ర్యాలీని జాయింట్ కలెక్టర్ అధితి సింగ్, ఎమ్మెల్యేలు ఆదినారాయణ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రారంభించారు.వెయ్యి మీటర్ల జెండాతో ర్యాలీ కొనసాగింది.స్వాతంత్ర సమరయోధుల త్యాగ ఫలమే నేడు స్వేచ్ఛగా జీవిస్తున్నామని అన్నారు.

## విద్యార్థినిపై స్కూలు క్యాటరింగ్ వర్కర్ వేధింపులు

**పాలకుర్తి** మైనర్ బాలికపై క్యాటరింగ్ వర్కర్ లైంగిక . పాలకుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. బాధిత విద్యార్థిని పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. గత నెల సెలవులపై ఇంటికి వెళ్లిన బాలిక, పాఠశాలకు వెళ్లకుండా ఇంటి వద్దనే ఉంటుండడంతో బాలిక తల్లిదండ్రులు ప్రశ్నించారు. పాఠశాలలో క్యాటరింగ్ వర్కర్ తనను లైంగికంగా వేధిస్తున్నట్టు బాలిక వెల్లడించింది. దాంతో తల్లిదండ్రులు పాలకుర్తి పాఠశాలకు చేరుకుని ప్రశ్నించారు. తరువాత పాలకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు.

## జోగి రమేష్ ఫ్యామిలీపై ఏసీబీ కేసు నమోదు



**విజయవాడ** జోగి రమేష్ ఫ్యామిలీ పై ఏసీబీ కేసు నమోదు అయింది. ఏ1 గా జోగి రాజీవ్ పేరు ఏసీబీ చేర్చింది. ఏ2 గా జోగి వెంకటేశ్వరావు పేరు చేర్చారు. మండల సర్వే రమేష్, విలేజ్ సర్వేయర్ దేదీప్య, వి నాగేశ్వరరావు నున్న సబ్ రిజిస్టర్ పై కేసు నమోదు చేసారు.

సెక్షన్ 120ఎ ,420 ఐపీసీ, పిసి యాక్ట్ 7,12 సెక్షన్ ఏపీ ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ సెక్షన్ 4 ప్రకారం ఆగస్టు 8న కేసు నమోదు చేసింది ఏసీబీ. అవ్వ వెంకట శేష నారాయణ ఫిర్యాదు మేరకు వెస్ట్ ఏసిపి విచారణ చేపట్టారు. విచారణ నివేదికను గతంలోనే డీజీపీకి ఎన్టీఆర్ జిల్లా సిపి సమర్పించారు. మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్ తప్పుడు సర్వే చేశారని, నివేదికలో విజయవాడ పోలీసులు పేర్కొన్నారు. నివేదిక ఆధారంగా ఏసీబీ కేసు నమోదు చేసింది. సర్వే జరపకుండా, సరిహద్దుల్లో ఉన్నవారికి నోటీసులు ఇవ్వకుండా సర్వే రిపోర్ట్ ఇచ్చినట్లుగా ఏసీబీ నిర్ధారించింది. 87 సర్వేనెంబర్ సిఐడి అటాచ్ లో ఉందని గుర్తించింది. నున్న సబ్ రిజిస్టర్ రికార్డ్స్ ను సరిగా పరిశీలించకుండానే రిజిస్ట్రేషన్ చేశారని పేర్కొంది.

## శంషాబాద్‌లో పోలీసుల స్పెషల్ ఆపరేషన్

**శంషాబాద్** పంద్రాగస్టుతో పాటు వినాయక చవితి వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ నిర్వహించారు.డీసీపీ రాజేష్ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీనివాసరావు సారథ్యంలో ఆర్జీఐఏ పోలీసులు రంగంలోకి దిగారు. వంద మంది స్పెషల్ పోలీస్ బృందంతో వివిధ హోటల్స్, లాడ్జీలు, బాయ్స్ హాస్టల్లో పాటు షాప్ లపై మెరుపు దాడులు నిర్వహించారు. ఈ మేరకు అనువణువునా తనిఖీలు చేపట్టారు. శంషాబాద్ లోని వివిధ పాన్ షాపుల్లో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న మత్తు సంబంధిత పదార్థాలను సీజ్ చేశారు. శాంతి భద్రతల విషయంలో ప్రజలకు భరోసా కల్పిస్తూనే, సంఘవిద్రోహశక్తులపై ఉక్కు పాదం మోపుతామని ఏసీపీ శ్రీనివాసరావు హెచ్చరించారు. ఇకనుంచి నిరంతరం ఆకస్మికంగా దాడులు కొనసాగిస్తామని ఆయన ప్రకటించారు..

## పాద వంతెన ప్రారంభించిన బీజేపీ నేతలు

**కత్బుల్లాపూర్** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ సర్కిల్ షాపూర్ నగర్ ప్రదాన రహదారి పై బి.జె.పి నిరసనకు దిగింది. గత ఐదేళ్ల క్రితమే షాపుర్ నగర్ సర్కిల్ లో నిర్మించిన పాద వంతెన (ఫుట్ ఓవర్ బ్రిడ్జి) ను కుత్బుల్లాపూర్ నియోజక వర్గ బిజెపి నాయకులు ఉద్రిక్తతల నడుమ ప్రారంభించారు. ప్రమాదాలు జరుగుతున్నా పాదాచారుల కోసం నిర్మించిన వంతెన ను తెరవాలని, ప్రభుత్వాదికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్న పట్టించుకోలేదని అన్నారు. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్న అధికారులు,నాయకుల పై చర్యలు తీసుకోవాలని షాపూర్ నగర్ చౌరస్తాలో బిజెపి నాయకులు ధర్నాకు దిగారు. పోలీసులు వచ్చి బిజెపి నాయకులను అదుపులోకి తీసుకున్నారు.

## హిందూ సంఘాల బంద్ విజయవంతం

**నిర్మల్** నిర్మల్ జిల్లా కేంద్రంలో హిందూ సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపుమేరకు బంద్ ప్రశాంతంగా కొనసాగింది. బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా ఒకరోజు బందుకు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని అన్ని వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా తమ తమ దుకాణాలను మూసి బంద్ లో పాల్గొంటున్నారు. దుకాణాలతోపాటు హోటల్లు, ప్రైవేట్ విద్యా సంస్థలు బంద్ లో పాల్గొని తమ మద్దతు తెలిపాయి.

## హత్తిగూడ చెరువు కబ్జాను పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్

**రంగారెడ్డి** బాగ్ హయత్ నగర్ సర్వే నెంబర్ 98,,99 లో 6 ఎకరాలు భూమి ఉంటుంది..ఇందులో 2022 సం..లో మొత్తం మార్చినారని కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ వాసులు ఫిర్యాదు మేరకు కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కాలువలు,, చెరువులు చాలా మంది కబ్జా లకు పాల్పడ్డారు.వారి పై కేసులు నమోదు చేయాలని కాలనీ వాసులు అన్నారు.

కాలువలో కూడా మట్టి పోసి నిర్మాణలు చెస్తున్నా వారి పై కూడా కేసులు పెట్టాలని అన్నారు. కాలనీ లే అవుట్ లోని ఓపెన్ స్పెస్ 400 గజాల స్థలాన్ని ఒక వ్యక్ఇ కబ్జా చేసి భారీ నిర్మాణం చేపట్టాడు. ఆ బిల్డింగ్ ను కూల్చివేయాలని కమిషనర్ రంగనాధ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.

# అధికారులతో మంత్రి నాదెండ్ల సమీక్ష

**కాకినాడ** తాజాగా మంగళవారం మరోసారి మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ విచ్చేశారు. జిల్లా కలెక్టర్, ఎస్ పి పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. .గతంలో పెట్టిన కేసులు పై ఆరా తీయడంతో పాటు మాజీ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డికి సంబంధించి రైస్ మిల్లుల వ్యవహారంపై తనిఖీలు చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు చంద్రశేఖర్ రెడ్డిని పూర్తిగా ఇరికించే ప్రయత్నాలు జరుగుతున్నాయని కూటమి నాయకులు చెబుతున్నారు. ఇప్పటికే చంద్రశేఖర్ రెడ్డి కాకినాడ వదిలేసారు. ఈ నేపథ్యంలో నాదెండ్ల సమీక్ష, పర్యటనపై చర్చ జరుగుతోంది.

## భారీగా తమిళనాడు రేషన్ బియ్యం స్వాధీనం

**కుప్పం** కుప్పం - పలమనేరు జాతీయ రహదారిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలోఒక కంటైనర్ టైరు పంచరైంది. దాంతో ఆ వాహనంలో తమిళనాడు రేషన్ బియ్యం వున్న విషయం వెలుగులోకి వచ్చింది. కంటైనర్ లో సుమారు 10 టన్నుల బియ్యం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రతిరోజు పదుల సంఖ్యల్లో కంటైనర్ వాహనాల్లో అక్రమంగా రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నా, అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు కంటైనర్ వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు.

## పేదల బియ్యాన్ని బొక్కేయడం దారుణం

**- మంత్రి నాదెండ్ల మనోహర్**

**కాకినాడ** గత జూన్ 28, 29, తేదీల్లో చేసిన తనిఖీ ల్లో సుమారు 50 వేల మెట్రిక్ టన్నుల బియ్యం దొరికింది. దాంట్లో సుమారు 26, వేల మెట్రిక్ టన్నులు బియ్యం కేవలం పి డి యస్ బియ్యం ఉండటం ఆశ్చర్యం కలిగించిందని మంత్రి నాదేండ్ల మనోహర్ అన్నారు. గత ప్రభుత్వం అధికారం లో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో సంబంధించిన అధికారులను కాని మీడియా ను కానీ ఆ చుట్టుపక్కల రానివ్వకుండా కట్టడి చేయడం చాలా విచారకరం అని అన్నారు.

పేదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఇచ్చే బియ్యం ఒకే కుటుంబానికి సంబంధించిన వారు కనుసైగలతో పేదల బియ్యం బొక్కేయడం దారుణం. ఎవరి మీద వ్యక్తిగతంగా కాకుండా తప్పు చేసిన వారిని వదలకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. పోర్టు లో ప్రస్తుతం చెక్ పోస్టు ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ప్రారంభంలో కొన్ని ట్రాఫిక్ సమస్యలు ఉండటం వాటిని త్వరలోనే అధికారులు పరిష్కారిస్తారని తెలిపారు. పోర్టులో ఎగుమతి దిగుమతి ల్లో పనిచేస్తున్న హమాలీలకు ఇబ్బందులు లేకుండా చేయడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.

## మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు



**మంథని** మహిళల భద్రత కోసమే షి టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని షీ టీమ్ సభ్యులు అన్నారు. మంగళవారం మంథని పట్టణం లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు భద్రత, ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని ఏఎస్ఐ గాంధీ, షీ టీం సిబ్బంది స్నేహలత, సురేష్, మంథని పోలీసు సిబ్బంది, విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## నూతన ఇసుక రీచ్ ఆప్రోచ్ రొడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

**- సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు చర్యలు**

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి (సుల్తానాబాద్):** సుల్తానాబాద్ మండలంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, నూతన ఇసుక రీచ్, తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. మండలంలోని నీరుకుల్లా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం రెగ్యులర్ గా శుభ్రం చేయాలని అన్నారు. గట్టేపల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా




ఉండాలని, వారికి నాణ్యమైన ఆహారం అందించాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పర్యటన సందర్భంగా అవెన్యూ ప్లాంటేషన్ ను కలెక్టర్ పరిశీలించారు. నీరుకుల, గట్టెపల్లి గ్రామాలలో నూతన రోడ్లకు ఇరువైపులా ఎత్తైన మొక్కలతో అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని అధికారులకు సూచించారు.సుల్తానాబాద్ మండలంలోని నీరుకుల, గట్టెపల్లి గ్రామాలలో నూతనంగా ఏర్పాటు చేయబోయే ఇసుక రీచ్ లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఇసుక రీచ్ లకు అవసరమైన అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించా లని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం సుల్తానాబాద్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్ పెండింగ్ జరిగిన దరఖాస్తుల వివరాలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యల పై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలు జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సచిన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండలంలో పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్



**చొప్పదండి** జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన జల్ల శ్రీహరి సోమవారం మృతిచెందగా మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం గత కొద్ది రోజుల క్రితం కొండాపూర్ గ్రామానికి చెందిన ఎలగుర్తి శంకర్ అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని తన ప్రగాఢ సానుభూతిని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ తెలిపి ధైర్యంగా ఉండాలని అన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ వెంట సర్పంచ్ ల ఫోరం మండల మాజీ అధ్యక్షులు పొనుగోటి కృష్ణారావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, పద్మశాలి సంఘం,ఐక్య సంఘం అధ్యక్షులు అంకం రాజేశం, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తూరు స్వామి, మండల ఉపాధ్యక్షులు పర్లపల్లి ప్రభుదాస్, బోయినపల్లి మండల మాజీ కో ఆప్షన్స్ సభ్యులు అజ్జు,బి ఆర్ఎస్ పార్టీ యువజన విభాగం చొప్పదండి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎండి సల్మాన్, నాయకులు మల్యాల మహిపాల్, గోలి ఐలయ్య, బండి రాజేందర్ రాచకొండ చంద్రమోహన్, ఆకునూరి మల్లయ్య, చల్లా లక్ష్మణ్, బొడ్డు మహేష్, గుండు రాజకుమార్,రమేష్, ఫ్రానీఛీస్, తదితర నాయకులు ఉన్నారు.

## శ్రీవారి సేవలో బాలీవుడ్ నటి అందాల తార ఝాన్వి కపూర్..

**తిరుమల** తిరుమల శ్రీవారిని బాలీవుడ్ నటి ఝాన్వి కపూర్ దర్శించుకున్నారు. ఉదయం విఐపి విరామ సమయంలో ప్రముఖ బాలీవుడ్ నటి ఝాన్వి కపూర్, శిఖర్ పహరియాలతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా?.ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ వెలుపలకు వచ్చినా జాహ్నవీ కపూర్ తో సెల్ఫీలు దిగేందుకు అభిమానులు ఉత్సాహం చూపించారు. ప్రతి సినిమా విడుదలకు ముందు ఝాన్వి కపూర్ శ్రీవారిని దర్శించుకోవడం అనవాయితీగా పెట్టుకుంది. అమ్మ శ్రీదేవి జన్మదినం సందర్భంగా తిరుమలకు రావడం విశేషం. తనతో పాటు బాయ్ ఫ్రెండ్ శిఖర్ పహరియాతో తిరుమలకు సోమవారం రాత్రి చేరుకొని., మంగళవారం ఉదయం స్వామి వారి సేవలో పాల్గొన్నారు. ఇక తెలుగులో జూనియర్ ఎన్టిఆర్ తో కలసి దేవర సినిమాలో కథానాయకిగా నటిస్తున్నారు. ఈ సినిమాలో ఇప్పటికే పాటలు విడుదల అయ్యి సందడి చేస్తున్నాయి. హిందీలో ఉలాజ్, సన్నీ సంస్కారీ కి తులసి కుమారి కథానాయకిగా చిత్ర చిత్రీకరణ సాగుతోంది.

## అన్న క్యాంటీన్‌లో పవన్ కళ్యాణ్ ఫోటో లేదు

**పిఠాపురం** అన్న క్యాంటీన్లో పవన్ కళ్యాణ్ చిత్రపటం లేకపోవడంతో జనసేన నాయకులు ఆందోళన వ్యక్తం చేసారు. జనసేన నాయకులు చెల్లుబోయిన సతీష్ మాట్లాడుతూ ఆగస్ట్ 15 తారీఖున అన్న క్యాంటీన్ లు మళ్ళీ ప్రారంభం కావడం నియోజకవర్గం ఆనందించదగిన విషయం. కానీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, నియోజకవర్గ ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ చిత్రపటం అన్న క్యాంటీన్లో లేకపోవడం చాలా బాధాకరం ఉంది. నియోజకవర్గం లో కార్యకర్తలు అభిమానులు దీనిపై చాలా విచారణ వ్యక్తం చేస్తున్నారు. దీనిపై నాలుగు రోజుల క్రితమే మున్సిపల్ కమిషనర్ కి ఫిర్యాదు చేసాం. రెండు రోజుల్లో ప్రారంభం కాబోతున్న, ఇంకా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. మున్సిపల్ కమిషనర్ దీనిపై పునరాలోచన చేసి పవన్ కళ్యాణ్ చిత్రపటం అన్న క్యాంటీన్లో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు.

## జాతీయ జెండా ర్యాలీ

**నంద్యాల** నంద్యాల పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హార్ ఘర్ తిరంగ ప్రతి ఇంటికి జాతీయ జెండా చేరాలన్న ముఖ్య ఉద్దేశంతో నిర్వహించే కార్యక్రమంలో స్థానిక టెక్క మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ జాతీయజెండా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ జాతీయ జెండా ర్యాలీని ప్రారంభించి ప్రతి ఒక్కరూ దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల జీవిత గాధలను గుర్తుచేసుకుని దేశ అభివృద్ధికి పన:రంకితమవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఐఏఎస్,జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చిరుత సంచారం కలకలం

**శ్రీశైలం** నంద్యాల జిల్లా శ్రీశైలంలో తెల్లవారుజామున చిరుత పులి సంచారం కలకలం రేపింది. శ్రీశైలం క్షేత్రంలోని పాతాళగంగ మార్గంలోని 110 కాటేజ్ దేవస్థానం ఏఈఓ మోహన్ ఇంటి వెనుక తెల్లవారుజామున చిరుత సంచరించింది.ఇంటి వెనుక ప్రహరీ గోడపై నడుచుకుంటూ వచ్చి గోడ దూకి ఓ కుక్కను ఎత్తుకేలెందు ప్రయత్నించింది.

కుక్క ఒక్కసారిగా గట్టిగా అరవడంతో లైట్ వేశారు. దీనితో చిరుత పులి కుక్కను వదిలేసి ప్రహరీ గోడ దూకి వెళ్ళిపోయింది. చిరుత పులి సంచారం మొత్తం ఏ ఈ ఓ మోహన్ ఇంటి వెనుక సీసీ కెమెరాలో చిరుతపులి సంచారం దృశ్యాలు రికార్డ్ అయినవి ఈరోజు తెల్లవారుజామున సుమారు 3.20 గంటల సమయంలో ఇళ్ల వద్దకు చిరుత పులి రావడంతో జనసంచార ప్రదేశాల్లో చిరుత సంచరించడం పై స్థానికులు,భక్తులు భయాందోళనకు గురి అవుతున్నారు.అయితే శ్రీశైల క్షేత్ర పరిధి అటవీ ప్రాంతానికి దగ్గరగ చుట్టూ దట్టమైన నల్లమల్ల అడవి ఉండడంతో తరచూ అనేకసార్లు చిరుతపులు జనసంచారంలోకి వస్తూ అటవీ ప్రాంతంలోకి వెళ్లడం పరిపాటిగా మారింది.

## అధికార పార్టీపై మండిపడ్డ వైసీపీ ఎమ్మెల్యే విరుపాక్షి..

**ఆలూరు** రెండు రాష్ట్రాల ప్రభుత్వం విఫలం వల్ల తుంగభద్ర డ్యాం నుండి లక్షల క్యూసెక్కులు నీరు వృధాగా సముద్రంలో కలిసిపోతున్న ప్రభుత్వాలు ఇప్పటికీ స్పందించకపోవడం సిగ్గుచేటు అని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి అన్నారు. తుంగభద్ర డ్యాం 19వ గేటు తెగిపోవడం 48 గంటలు గడుస్తున్న ఆంధ్రప్రదేశ్ నుంచి ఏ మంత్రి కూడా డ్యామ్ అధికారులతో చర్చలు జరిపిన దాఖలాలు లేవని,ఈ విపత్తు వల్ల కర్నూలు జిల్లాలో లక్షలు ఎకరాలకు తాగునీరు సాగునీరు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

తుంగభద్ర డ్యామ్ దిగువ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు మరియు రైతులకు నష్ట నివారణ కొరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు.తుంగభద్ర డ్యాం మంచి వృధాగా పోతున్న నీరును అరికట్టకుండా జగన్మోహన్ రెడ్డి పై విమర్శించడం సమంజసం కాదని అన్నారు.చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయకుండా పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు.డ్యామ్ గేట్ తేగిపోవడం జగన్మోహన్ రెడ్డి మీద నిందలు వేయడం టీడీపీ నాయకులకు సరికాదు అని అన్నారు.

